సాక్షి 24|7

అనంతపురం

సోమవారం 21-8-2017

26,284	2016-17లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగిన ప్రసవాలు
4,440	ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగిన సిజేరియన్లు
63	గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవమైన 42 రోజుల్లోపు మృతి చెందిన వారి సంఖ్య
830	ఏడాదిలోపు మృత్యువాత పడిన శిశువులు
1159	కడుపులోనే మృతి చెందిన శిశువులు

డెలివర్రీ

'బర్త్‌ప్లాన్' లేక తప్పని ప్రసవ వేదన

- సర్వజనాస్పత్రిలోనూ ఆగని గర్భిణుల ఘోష
- తాజాగా ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం
- మూడ్రోజుల క్రితం బాలింత మృత్యువాత

అనంతపురం మెడికల్ :

మాతాశిశు సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తీసుకొస్తున్నా వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యంతో మృత్యుఘంటికలు మోగుతూనే ఉన్నాయి. గర్భం దాల్చినప్పటి నుంచి 'బర్త్‌ప్లాన్' సరిగా లేకపోవడం, ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించకపోవడంతో ఈ దుస్థితి నెలకొంటోంది. మరోవైపు జిల్లాకే పెద్దదిక్కుగా ఉన్న సర్వజనాస్పత్రిలో

- మిగతా 2లో▶



సర్వజనాస్పత్రిలోని ఈఓటీలో ఆపరేషన్ టేబుళ్లు ఖాళీగా లేకపోవడంతో బయట ప్రసవ వేదన పడుతున్న గర్భిణి

విడపనకల్లు మండలం గడేకల్లుకు చెందిన రాజేశ్వరి ఈనెల 12న కాన్పుకోసం సర్వజనాస్పత్రికి వచ్చింది. అదే రోజు సిజేరియన్ చేయగా మగబిడ్డకు జన్మనిచ్చింది. మరుసటి రోజు నుంచి కడుపు ఉబ్బరంగా ఉండడంతో పాటు రక్తస్రావం ఆగకపోవడంతో మళ్లీ ఆపరేషన్ చేశారు. చివరకు మూడ్రోజుల క్రితం ఆమె మృత్యువాతపడింది. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందన్న వాదనలున్నా.. వాస్తవానికి ఈమె గర్భం దాల్చినప్పటి నుంచి 'బర్త్‌ప్లాన్' సరిగా లేదు. వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం గాల్లో కలిసింది.



దమ్మారో దమ్..



- కదిరిలో గమ్మత్తు దందా
- విద్యాసంస్థల వద్ద గంజాయి విక్రయాలు
- మైకంలో తేలిపోతున్న యువత
- చింతపల్లి నుంచి కదిరికి సరఫరా
- మత్తులో జోగుతున్న నిఘా

యువత మత్తులో చిత్తవుతోంది. పుస్తకాలు పక్కన పెట్టి దమ్ము మీద దమ్ము కొడుతోంది. కన్నవారి కలలను కాలరాస్తూ మైకంలో తేలిపోతోంది. మత్తుకు బానిసగా మారి... అయినవారికి నరకం చూపుతోంది. కదిరి కేంద్రంగా సాగుతున్న ఈ గమ్మత్తు దందాకు వేలాది మంది బలైపోతున్నా...కఠినంగా వ్యవహరించాల్సిన 'ఖాకీ' కళ్లు మూసుకుంది.

-కదిరి:

2

తల్లిపై తనయుడి దాడి



తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణమ్మ

ధర్మవరం అర్బన్: తల్లిపై తనయుడు దాడి చేసి గాయపరిచిన ఘటన ఆదివారం పట్టణంలోని దుర్గానగర్‌లో జరిగింది. వెంకటరమణమ్మ తన కుమారుడు నాగభూషణ వద్దకు వెళ్లి తనతో అప్పు తీసుకున్న రూ.2 వేలు ఇవ్వాలని అడిగింది. ఆగ్రహించిన కుమారుడు తల్లిపై దాడిచేశాడు. తలకు తీవ్రగాయాలైన వెంకటరమణమ్మను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఐదు నెలల బాలుడికి డెంగీ

బుక్కపట్నం: చంద్రాయనిపల్లిలో ఓ బాలుడు డెంగీ జ్వరంతో బాధపడుతున్నాడు. గ్రామానికి చెందిన చెన్నుడు కుమారుడు 5 నెలల హర్ష అనారోగ్యానికి గురికావటంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం బాలుడు డెంగీ జ్వరంతో బాధపడుతున్నాడని నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం బాలుడిని బెంగళూరుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించినట్లు తండ్రి చెన్నుడు తెలిపాడు.

డెలి'వర్రీ'

▶మొదటిపేజీ తరువాయి

గర్భిణులు ప్రసవ వేదన అనుభవిస్తున్నారు. సరిపడా పడకలు లేవన్న కారణంతో అక్కడి సిబ్బంది నిండు గర్భిణులను కూడా నిర్ధాక్షిణ్యంగా బయటకు గెంటేస్తున్నారు. ఫలితంగా ప్రసవాలు ప్రమాదభరితంగా మారుతున్నాయి.

కొరవడిన పర్యవేక్షణ

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిబంధనల ప్రకారం ఓ మహిళ గర్భం దాల్చిన ఏడవ నెల నుంచి తప్పనిసరిగా ఏఎన్‌ఎంలు గర్భిణి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు ఆరా తీసి వాటిని ఎంసీపీ (మదర్ చైల్డ్ ప్రొటెక్షన్) కార్డులో నమోదు చేయాలి. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. హై రిస్క్ (రక్తహీనత) ఉన్నట్లు తేలితే క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. 108 వాహనానికి ముందే సమాచారం ఇచ్చి ఉండాలి. ప్రసవానికి వారం ముందు ఈడీడీ (ఎక్స్‌పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలివరీ) తెలుసుకుని ఐదు రోజుల ముందు ఆస్పత్రిలో అడ్మిషన్ చేసేలా చూడాలి. సాధారణంగా ప్రసవ సమయానికి 10 ఎంజీ కన్నా ఎక్కువగా హిమోగ్లోబిన్ ఉండాలి. 6 ఎంజీ లోపల ఉంటే తప్పనిసరిగా రక్తం ఎక్కించాలి. 8 నుంచి 10 ఎంజీ మధ్యలో ఉంటే ఐరన్ సిప్రోజ్ ఇంజెక్షన్లు (మూడు నుంచి నాలుగు) వేయించేలా చూడడంతో పాటు ఐరన్ ఫోలిక్ మాత్రలు ఉదయం, రాత్రి వేసుకునేలా చేయాలి. కానీ ఇవేవీ వైద్య ఆరోగ్యశాఖకు పట్టడం లేదు. జిల్లాలో ఒక బోధనాస్పత్రి, ఒక జిల్లా కేంద్ర ఆస్పత్రి, 80 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 15 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆస్పత్రులు ఉండగా వీటిలో గర్భిణులకు సంతృప్తికర సేవలు అందడం లేదు. సబ్ సెంటర్లలో కూడా గర్భిణులపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఉన్నా నామమాత్రంగా సేవలు అందుతున్నాయి. అసలు ఏఎన్‌ఎంలు గ్రామాల్లో అందుబాటులో ఉండడం లేదు. పట్టణాలు, నగరాల్లో అయితే పరిస్థితి మరీ ఘోరం. నెలవారీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందించాల్సి ఉన్నా... క్షేత్రస్థాయిలో సక్రమంగా ఆచరణకు నోచుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రసవ సమయంలో గర్భిణులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఏటా మరణాలు పెరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలు చేయడం మినహా క్షేత్రస్థాయిలో ఫలితాలను రాబట్టలేకపోతోంది.

పెద్దవడుగూరుకు చెందిన ఈమె పేరు అమీన్. ఈనెల 17న ప్రసవం కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రికి వచ్చింది. కనీసం బెడ్ కూడా ఇవ్వలేదు. దీంతో రెండ్రోజుల నుంచి ఆరు బయటే ఉంటోంది. శనివారం అర్ధరాత్రి దాటాక నొప్పలొచ్చాయి. లేబర్ రూంకు తీసుకెళ్దామనుకునేలోపే ఆదివారం తెల్లవారుజామున ఆరుబయటే ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత వార్డులోకి తీసుకెళ్లి తల్లీబిడ్డకు వైద్యం అందించారు. పెద్దాస్పత్రిలో గర్భిణులకు ఎలాంటి వైద్యం అందుతోందో ఈ ఘటనే నిదర్శనం.



సర్వజనాస్పత్రిలో మరీ ఘోరం

క్షేత్రస్థాయిలో పరిస్థితి ఒకలా ఉంటే ప్రసవం కోసం సర్వజనాస్పత్రికి వచ్చే వారు అడుగడుగునా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. సిజేరియన్లు చేయాల్సి వస్తే ప్రాణం మీద ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక్కడి ఈఓటీ (ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్)లో నిత్యం 10కి పైగా సిజేరియన్లు జరుగుతుంటాయి. వీటికి తోడు అపెండిక్స్, సర్జికల్ కేసులు, ఈఎన్‌టీ కేసులు కూడా ఉంటాయి. అయితే ఇక్కడ రెండు 'టేబుల్స్' మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇతర కేసులు ఎలా ఉన్నా గర్భిణులు మాత్రం నరకయాతన పడాల్సి వస్తోంది. నొప్పులతో ఆర్తనాదాలు చేయాల్సి వస్తోంది. మూడ్రోజుల క్రితం గుత్తికి చెందిన లావణ్యకు సిజేరియన్ అవసరం కావడంతో ఈఓటీ వద్దకు తెచ్చారు. ఆపరేషన్ టేబుల్స్ ఖాళీగా లేకపోవడంతో బయట ఓ గదిలో కూర్చోబెట్టి సెలైన్ బాటిల్ ఎక్కించి అలాగే వదిలేశారు. ఈ క్రమంలో నొప్పులు భరించలేక ఆమె నరకయాతన అనుభవించింది. ప్రధానంగా ఇక్కడి ఆంటినేటల్ వార్డులో గర్భిణులు అవస్థలు పడుతున్నా జిల్లా యంత్రాంగానికి పట్టడం లేదు. వైద్యుల తీరూ తీసికట్టుగా ఉంటోంది.

దమ్మారో దమ్...

కదిరి: కదిరిలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీనివెనుక పట్టణానికి చెందిన ఓ ముఠా ఉంది. కదిరికి చెందిన వ్యక్తే ఆ ముఠా నాయకుడు కూడా. ఈయనకు పట్టణానికి చెందిన మరో నలుగురు వ్యక్తులు సహకరిస్తున్నారు. వీరు యువతను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగిస్తున్నారు. మాయమాటలతో అమాయక యువకులను ఈ మత్తులోకి దింపి 'క్యాష్' చేసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణంలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల వద్దే ఈ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కో ప్యాకెట్(3గ్రాములు) రూ.100 చొప్పున చిన్న చిన్న పాకెట్ల రూపంలో అమ్ముతున్నారు. విద్యార్థులు సిగరెట్లలోని పొగాకును కొంత తొలగించి, అందులో గంజాయిని కలుపుకొని దమ్ములాగిస్తున్నారు. యువకులకు అలవాటు చేసేందుకు మొదట్లో మూడు, నాలుగు రోజులు ఉచితంగానే గంజాయి పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. వలీసాబ్ రోడ్, మశానంపేట, రైల్వేస్టేషన్ రోడ్, రాయచోటి రోడ్, దేవళం వీధి ఇంకా పలుచోట్ల గంజాయి దందా సాగుతోంది.

"నా కొడుకు కదిరిలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. చెడు సహవాసంతో గంజాయికి అలవాడు పడ్డాడు. రోజూ రూ.100 ఇవ్వాల్సిందే. లేకపోతే గొడవే. కాలేజీ నుంచి మత్తులో తూలుతూ వస్తాడు. కారణం లేకుండానే నవ్వుతాడు..ఇంకోసారి ఏడుస్తాడు. ఎప్పుడూ కళ్లు అదోలా ఉంటాయి. మేం ఏం చెప్పినా విసుగు పడతాడు. మావాడే కాదు..కదిరిలో ఇప్పటికే చాలామంది యువకులు గంజాయికి అలవాటు పడ్డారు."

– గంజాయికి అలవాటు పడిన ఓ యువకుడి తండ్రి ఆవేదన ఇది

కదిరికి చేరుతున్నదిలా...

పట్టణానికి చెందిన గంజాయి ముఠా నాయకుడు మున్సిపల్ పరిధిలోని పార్థసారథి కాలనీ, నిజాంవలీ కాలనీ, వీవర్స్ కాలనీకి చెందిన కొందరు మహిళలను గంజాయి రవాణా కోసం నియమించాడు. వారు వారానికోసారి వారు ఆర్టీసీ బస్సులో విశాఖపట్నం వెళ్తారు. అప్పటికే చింతపల్లి నుంచి తీసుకువచ్చి బ్యాగుల్లో నింపిన గంజాయిని 7 కిలోల చొప్పున ఒక్కక్కరూ తీసుకువస్తారు. ఇందుకు గాను వీరికి రూ. 3 వేలు ఇస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే...

కదిరి చెందిన మహిళలందరూ ప్రయాణికుల్లాగానే తమ బ్యాగుల్లో గంజాయిని భద్రపరచుకొని ఒక్కోసారి నేరుగా బస్‌లో కదిరికి చేరుకుంటారు. లేదంటే తలుపుల మండలం కుర్లిరెడ్డివారిపల్లి వద్ద బస్సు దిగి అక్కడి నుండి ఆటోల్లో వస్తారు. ఏదైనా అనుమానం వస్తే పులివెందులలోనే బస్సు దిగి అక్కడి నుండి మరో బస్సులో కదిరికి చేరుకుంటారు. ఈ గంజాయి దందా...రవాణా గురించి ఊరూవాడా తెలిసినా నిఘా వ్యవస్థ మాత్రం నిద్ర మత్తు నటిస్తోంది.

నాడీవ్యవస్థ పనితీరు మందగిస్తుంది



గంజాయి, హెరాయిన్, ఫోర్ట్‌విన్ ఇంజెక్షన్లు, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలను తీసుకుంటే నాడీ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కండరాలు, నరాల బలహీనత, జ్ఞాపకశక్తి దెబ్బతింటుంది, అసహనం, కుంగుబాటు, బరువుతగ్గిపోవడం వంటి రుగ్మతల బారిన పడతారు. ఇలాంటి కేసులు ఈ మధ్య కదిరి యువతలో ఎక్కువగా చూస్తున్నాం.

–డా.మదన్‌కుమార్, వైద్యనిపుణులు, కదిరి

తల్లిదండ్రులదే బాధ్యత



పిల్లలు డబ్బు ఎలా ఖర్చు చేస్తున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలి. వారి ప్రవర్తనపై ఓ దృష్టి పెట్టాలి. కళాశాలకు వెళ్లి పిల్లల చదువు, వారి స్నేహితుల వివరాలు ఆరా తీయాలి. పిల్లలతో రోజూ కాసేపు సరదాగా మాట్లాడేందుకు కొంత సమయం కేటాయించాలి.

–దశరథనాయక్, న్యాయవాది, కదిరి

నిఘా పెడతాం..



గంజాయితో పాటు ఇంకా ఇతర మాదక ద్రవ్యాల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. దీని వెనుక దాగి ఉన్న అసలు వ్యక్తులు వారు ఎంతటివారైనా వదిలిపెట్టం. యువత వాటి బారిన పడకుండా కళాశాలల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తాం. అవసరమైతే ఇందుకోసం ప్రత్యేక టీంలను నియమిస్తాం.

–జీవీజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ

గర్భశోకం

నవ మాసాలు మోసిన కన్న బిడ్డ కళ్లెదుటే కానరాని లోకాలకు వెళ్లాడు. అడుగడుగునా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో ఓ అమ్మకు గర్భశోకమే మిగిలింది. వైద్యుల తీరుతో కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు.

- వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి
- పెద్దాస్పత్రిని నమ్ముకుని వస్తే కడుపుకోత మిగిల్చిన వైనం
- పిండం కదల్లేదని చెప్పినా పట్టించుకోలేదు
- ఆందోళన చేసిన కుటుంబ సభ్యులు


మృతి చెందిన బిడ్డను చూస్తున్న తండ్రి నాగరాజు, కన్నీరుమున్నీరవుతున్న నాగరాజు సోదరి

అనంతపురం మెడికల్:

సర్వజనాస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో ఆదివారం ఉదయం మగశిశువు మృతి చెందాడు. పెద్దాస్పత్రిని నమ్ముకుని వచ్చిన తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం గొల్లవాండ్లపల్లికి చెందిన జయలక్ష్మి, నాగరాజు భార్యాభర్తలు. వీరికి మూడేళ్ల కుమార్తె ఉంది. రెండో సారి గర్భం దాల్చడంతో డోన్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు తీసుకున్నారు. ఈ నెల 8వ తేదీ ఈడీడీ (ప్రసవం అయ్యే తేదీ) అంచనా వేశారు. ఇటీవల స్కానింగ్ చేయించుకోగా 16వ తేదీ అవుతుందని ఈడీఈ వచ్చింది. అనుకున్న సమయానికి ప్రసవం కాకపోవడంతో ఆమె ఆందోళన చెందింది. అనంతపురం సర్వజనాస్పత్రిలో గర్భిణులకు వైద్య సేవలు బాగా అందిస్తారని, పుట్టిన పిల్లలకు అనారోగ్యం చేస్తే ఎస్ఎన్‌సీయూలో ఉంచి వైద్యం చేస్తారని అదే గ్రామానికి చెందిన కొందరు చెప్పడంతో ఇక్కడే ప్రసవం చేయించుకోవాలనుకుంది. శనివారం ఉదయం 11.49 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి సర్వజనాస్పత్రికి వచ్చి గైనిక్ ఓపీ చూపించుకుంది. 12.38 గంటలకు అడ్మిషన్ చేయించుకున్నారు.

అడుగడుగునా నిర్లక్ష్యమే..

అడ్మిషన్ అయిన తర్వాత జయలక్ష్మికి పలు రకాల పరీక్షలు చేశారు. అయితే ఆంటినేటల్ వార్డులో ఆమెకు ఎలాంటి సౌకర్యమూ కల్పించలేదు. కనీసం బెడ్డు కూడా ఇవ్వలేదు. దీంతో అక్కడే కూర్చుండిపోయింది. వార్డులోకి వెళ్లి నడుము నొప్పిగా ఉందని చెప్పినా పట్టించుకోలేదు. గర్భంలో పిండం కదలికలు సరిగా లేవని చెప్పినా చెవికేసుకోలేదు. చివరకు రాత్రి 8 గంటల నుంచి ప్రసవ నొప్పులు ప్రారంభం అయ్యాయి. భర్తతోపాటు తల్లి మల్లమ్మను వెంటబెట్టుకుని డెలివరీ రూం వద్దకు వెళితే 'ఇప్పుడే డెలివరీ కాదులే' అంటూ గెంటేసేంత పని చేశారు. అప్పటికే అర్ధరాత్రి దాటిపోయింది. భార్య పడే కష్టాన్ని చూసిన భర్త గట్టిగా మాట్లాడడంతో లోపలికి తీసుకున్నారు. ఆదివారం ఉదయం 7.10 గంటలకు జయలక్ష్మి మగ బిడ్డకు జన్మనిచ్చింది. బయటకు వచ్చి ఈ విషయాన్ని చెప్పిన వైద్య సిబ్బంది.. టవల్‌ను తెచ్చుకోవాలని మల్లమ్మకు సూచించారు. ఆమె తెచ్చేలోగానే బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగా లేదని, పుట్టిన వెంటనే ఏడవలేదంటూ ఎస్ఎన్‌సీయూకు పంపారు. అక్కడ పరీక్షించిన వైద్యులు శిశువు మృతి చెందినట్లు నిర్ధారించారు.

వైద్యుల తీరుపై ఆగ్రహం

తమ బిడ్డ మృతికి వైద్యులే కారణమని కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. అక్కడే ఆందోళనకు దిగారు. ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి నరకయాతన అనుభవించామని, తీరా ఇప్పుడు బిడ్డ చనిపోయాడని చెప్పడం ఎంత వరకు న్యాయమని రోదిస్తూ ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంఓ డాక్టర్ లలిత అక్కడికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. జయలక్ష్మి ఇక్కడికి వచ్చే సమయానికే గర్భంలోని శిశువు పరిస్థితి బాగా లేదని చెప్పారు. అయితే దీన్ని బాధితులు ఖండించారు. మీ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇలా చెబుతారా అని ప్రశ్నించారు. దీంతో విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పడంతో నాగరాజు తన బిడ్డను తీసుకుని ఖననం చేసేందుకు వెళ్లిపోయాడు.

బాగా చూస్తారని వస్తే చంపేశారయ్యా..



కాగా బిడ్డ మృతి చెందిన విషయం తల్లికి ఆలస్యంగా తెలిసింది. ప్రసవానంతరం ఆమెను పోస్ట్‌నేటల్ వార్డులోకి తీసుకెళ్లిన తర్వాత శిశువుకు ఎస్ఎన్‌సీయూలో చికిత్స అందిస్తున్నామని చెప్పారు. రెండు గంటల తర్వాత ఈ విషయం చెప్పడంతో జయలక్ష్మి కన్నీరుమున్నీరయ్యారు. 'బాగా చూస్తారని వస్తే చంపేశారయ్యా.. రాత్రి నుంచి చెబుతానే ఉన్నా..ఎవరూ పట్టించుకోలేదు' అని రోదించింది. పక్కనే ఉన్న బాలింతలు సర్దిచెప్పినా ఆమె కన్నీరు మాత్రం ఆగలేదు.

కూలి పనులకొచ్చి కానరాని లోకాలకు..

హిందూపురం – మడకశిర రోడ్డుపై అర్ధరాత్రి పూట రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ కూలీని గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. కొద్దిరోజుల కిందట కూడా ఓ వృద్ధురాలు ఈ విధంగే మృత్యువాతపడింది. దీన్ని మరువకముందే మరొక సంఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని కూలీ మృత్యువాత


మృతి చెందిన రామచంద్ర

పరిగి: కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ జిల్లా కొండావులపల్లికి చెందిన మాల రామచంద్ర (55) కూలి పనుల కోసం పరిగి మండలం కొడిగెనహళ్లికి వలస వచ్చాడు. బీసీ కాలనీలో నివాసముంటూ పనులకెళ్లేవాడు. వారంలో ఒక రోజు స్వగ్రామానికి వెళ్లి వచ్చేవాడు. రోజువారీ పనుల లాగే శనివారం కూలిపని ముగించుకుని కొడిగెనహళ్లికి చేరుకున్నాడు. అర్ధరాత్రి పంచాయతీ కార్యాలయ సమీపాన హిందూపురం– మడకశిర రోడ్డుపై నడిచి వెళుతుండగా హిందూపురం నుంచి వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తల, మిగిలిన భాగాలకు బలమైన దెబ్బలు తగలడంతో రామచంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చుట్టుపక్కలవారు వచ్చి చూసి పరిగి పోలీసులకు సమాచారమందించారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని మృతుడి వివరాలు సేకరించారు. మృతుడు రామచంద్రకు భార్య ముద్దమ్మ, కుమారుడు శ్రీనివాసులు ఉన్నారు. ఎస్ఐ శరత్‌చంద్ర కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయండి: ప్రమాద విషయం తెలియగానే పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్, రూరల్ సీఐ రాజగోపాలనాయుడు ఆదివారం పరిగి పోలీసులతో కలిసి కొడిగెనహళ్లికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లతోపాటు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించాలని పోలీసులకు ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో మెకానిక్ దుర్మరణం

తనకల్లు: నల్లచెరువు మండలం చిన్నపల్లోల్లపల్లి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కదిరికి చెందిన మస్తాన్‌వలి (35) దుర్మరణం చెందాడు. ఇదే ప్రమాదంలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కదిరి పట్టణంలోని కంచుకోటకు చెందిన మస్తాన్, అల్లాబకాష్ ఇద్దరు ట్రాక్టర్ మెకానిక్‌లుగా పనిచేస్తున్నారు. వ్యక్తిగత పని మీద ఇద్దరూ స్కూటీ వాహనంలో తనకల్లుకు వచ్చారు. పని పూర్తి చేసుకున్న తరువాత అదే వాహనంలో కదిరికి బయలుదేరారు. అయితే జాతీయ రహదారి పక్కన ఉన్న వాటర్‌ట్యాంకు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న స్కూటీని బలంగా ఢీకొంది. లారీ మస్తాన్‌పై వెళ్లడంతో అతని తల ఛిద్రమై, మెదడు బయటకు వచ్చి రోడ్డుపై పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అల్లాబకాష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని డ్రైవర్ మృతి

పెనుకొండ: అమ్మవారుపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి లారీ ఢీకొని మరొక లారీ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బన్నేరుగట్టకు చెందిన కృష్ణ (38) బెంగళూరు నుంచి తాడిపత్రికి ఖాళీ సిమెంటు లారీతో వస్తున్నాడు. అమ్మవారుపల్లి వద్ద ముందు వెళుతున్న సిమెంటు పైపుల లారీని స్పీడ్‌బ్రేకర్ వద్ద ఢీకొన్నాడు. క్యాబిన్‌లోనే కూరుకుపోయిన కృష్ణను కాసేపటి తర్వాత ఎస్ఐ జనార్ధన్, పోలీసు సిబ్బంది గ్రామస్తుల సాయంతో బయటకు తీసి అనంతపురం ఆస్పత్రికితరలించారు. పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం ప్రమాద స్థలిని ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండటంపై డీఎస్పీ కరీముల్లా షరీఫ్‌తో ఆరా తీశారు. హైవేపై స్పీడ్ బ్రేకర్లు పెద్దవిగా కాకుండా చిన్నవి వేయాలని, అవసరమైతే ఇతర ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని సూచించారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

జిల్లాలో వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒంటరి జీవితం వద్దనుకుని ఒకరు.. అప్పుల బాధ భరించలేక మరొకరు.. బలవన్మరణానికి పాల్పడగా.. మరొక వ్యక్తి ఆత్మహత్యకు కారణాలు తెలిసి రాలేదు. వీరి మృతితో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

బైక్ మెకానిక్ బలవన్మరణం


మృతి చెందిన గోవర్ధన్

తాడిపత్రి రూరల్: తాడిపత్రి పట్టణంలోని శ్రీరాముల పేటకు చెందిన మెకానిక్ గోవర్ధన్ (27) గన్నెవారిపల్లికాలనీలోని తన మెకానిక్ షెడ్‌లో ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గోవర్ధన్‌కు రెండు రోజుల క్రితమే ప్రేమవివాహమైనట్లు తెలిసింది. కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడా.. ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

అప్పల బాధతో యువకుడు..


మల్లికార్జున మృతదేహం

పరిగి: గొల్లపల్లికి చెందిన చిన్న మలయ్యగారి మల్లికార్జున అలియాస్ సీఎం మల్లి (25) అప్పులు ఎక్కువై బయట తలెత్తుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శరత్‌చంద్ర, బంధువులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. హిందూపురంలోని ముద్దిరెడ్డిపల్లిలో మగ్గాలు నేస్తూ భార్య, కుమార్తెను పోషించేవాడు. గ్రామంలో చిట్టీలు వేసి.. పలువురికి పూచీ కూడా పడ్డాడు. ఈ క్రమంలో దాదాపు రూ.లక్ష వరకు అప్పయ్యింది. మద్యం, ఇతర వ్యసనాలకు అలవాటుపడటంతో మరో లక్ష రూపాయల వరకు చేతి బదుల రూపంలో పలువురి వద్ద అప్పు చేశాడు. వచ్చిన సంపాదనతో అప్పులు తీరకపోవడం.. కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం అర్ధరాత్రి ఇంటి సమీపంలోని చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం వేకువజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఎస్ఐ శరత్‌చంద్ర తన పోలీసు బృందంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఒంటరితనం భరించలేక వితంతువు...

చెన్నేకొత్తపల్లి(కనగానపల్లి): చెన్నేకొత్తపల్లి మండలం చిన్న మొగలాయిపల్లిలో ఆదివారం లక్ష్మిదేవి(52) అనే వితంతువు ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. లక్ష్మిదేవి భర్త శ్రీనివాసులురెడ్డి మూడేళ్ల కిందట గుండెపోటుతో మృతి చెందాడు. అప్పటి నుంచి ఒంటిరిగా నివసిస్తున్న ఆమె మానసిక వేదనకు గురైంది. దీంతో ఆమె ఆదివారం తెల్లవారుజామున తన ఇంటిలోనే ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పటించుకుంది. చుట్టు పక్కల వారు గమనించి ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయింది. ఈమెకు వివాహమైన ఒక కూతురు ఉంది.

అనంతపురం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

'అనంత'లో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీ

- నేటి నుంచి 23 వరకు అండర్–14 ఫుట్‌బాల్ పోటీలు
- హాజరుకానున్న 13 జిల్లాల క్రీడాకారులు
- అనంత క్రీడా గ్రామంలో ఏర్పాట్లు పూర్తి



ఫుట్‌బాల్ టోర్నీ కోసం క్రీడా మైదానాలను సిద్ధం చేసిన దృశ్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్:

అండర్–14 బాలుర రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి అనంత వేదికగా నిలవనుంది. నేటి నుంచి ఈ నెల 23వ తేదీ వరకు రాష్ట్రస్థాయి టోర్నీని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. అనంత క్రీడా గ్రామం(ఆర్డీటీ క్రీడా మైదానం)లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నీలో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్డీటీ సహకారంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నీని లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. అనంత క్రీడా గ్రామంలోని రెండు క్రీడా మైదానాల్లో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు.

నేడు ప్రారంభోత్సవం : అండర్–14(సబ్–జూనియర్) ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక అనంత క్రీడా గ్రామంలో ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

నేడు తలపడనున్న మ్యాచ్ వివరాలు:

గ్రౌండ్–1: కర్నూలు–పశ్చిమగోదావరి, చిత్తూరు–విజయనగరం, గ్రౌండ్–2 : తూర్పుగోదావరి–కృష్ణ జట్లు తలపడనున్నాయి.

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

రేపు జాబ్‌మేళా

అనంతపురం ఎడ్యుకేషన్: బెంగళూరుకు చెందిన డ్మార్ట్ కంపెనీలో క్యాషియర్, గోడౌన్ అసిస్టెంట్లు, జీఆర్ఎన్ అసిస్టెంట్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఈనెల 22న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.కళ్యాణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లొమా చేసిన వారు అర్హులన్నారు. 18–25 ఏళ్ల లోపు ఉండాలని, మొత్తం 50 ఖాళీలున్నాయి వివరించారు. నెలకు వేతనం రూ. 9వేలు ఉంటుందని, ఆసక్తిగల నిరుద్యోగులు బయోడేటా, సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు.

రేపు టీటీడీసీలో జాబ్‌మేళా

అనంతపురం టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ –వెలుగు, ఈజీఎం ఆధ్వర్యంలో ఈనెల 22న టీటీడీసీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీలో పని చేసేందుకు ఆసక్తి ఉన్న వారు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చన్నారు. 18 నుంచి 21 ఏళ్లలోపు ఉన్న యువకులు ఎంపీసీ/బైపీసీలో 60 శాతం ఉత్తీర్ణులై ఉండాలన్నారు.

ఆర్డర్‌ఆఫ్ మెరిట్ అవార్డ్స్–2017కు ఆన్‌లైన్ ఓటింగ్

అనంతపురం ఎడ్యుకేషన్:

జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు ఆన్‌లైన్ ఓటింగ్‌లో పాల్గొనాలని సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు రోశన్న ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ విద్యా సంవత్సరం (2017–18) నుంచి రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరుకు జన్మభూమి వెబ్‌పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే జన్మభూమి వెబ్‌పోర్టల్‌లో ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డ్స్–17 కోసం ప్రిన్సిపాళ్లు, విద్యార్థులకు ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించనున్నారు. ట్విటర్ అకౌంట్ ద్వారా మాత్రమే ఓటింగ్ చేసే అవకాశం కల్పించారు.


'శ్రీ మదనురే ప్రభు' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం ఎడ్యుకేషన్:

హిందీభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో ఏటా పంపిణీ చేసే 'శ్రీ మదనురే ప్రభు విశిష్ట హిందీ సేవా పురస్కార్–17' అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని హిందీ సేవా సదన్ వ్యవస్థాపకులు, హిందీ ప్రచారసభ కార్యదర్శి ఎస్.గైబువల్లి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

ఆసక్తిగలవారు హిందీ సేవా సదన్, సాయినగర్ 1వ క్రాస్, అనంతపురం లేదా దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఏలూరు రోడ్డు విజయవాడ చిరునామాలకు దరఖాస్తులు నేరుగాగానీ, పోస్టల్ ద్వారా గానీ పంపాలని సూచించారు. వివరాలకు 99128 58009, 98487 83787 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి సోమవారం నిర్వహించే పూజల వివరాలు

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పూజలు
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
33.8°/24.7°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2



పాధూరు మార్కెట్







అనంతపురం పాతూరులోని కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛత కరువైంది. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే మార్కెట్లో సరైన సౌకర్యాలు లేక కొనుగోలుదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికి మార్కెట్ అంతా బురదమయంగా మారింది. కాలు తీసి కాలు పెట్టడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం

ముస్లిం సమైక్యతా శంఖారావానికి తరలిరండి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

అనంతపురం కల్చరల్: ఏపీ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 27న వైఎస్సార్ కడప జిల్లాలో జరిగే ముస్లిం సమైక్యతా శంఖారావానికి ముస్లింలు తరలిరావాలని ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షులు మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పాతూరు మసీదులో సమైక్యతా శంఖారావం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయని, మతపరమైన వ్యవహారాలలో జోక్యం చేసుకుంటూ ముస్లింలను అశాంతికి గురి చేస్తోన్నాయని విమర్శించారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అట్టడుగు స్థాయిలో ఉన్న ముస్లిం సమాజాన్ని చైతన్యం చేసి వారి హక్కులు సాధించుకోవడానికి నిర్వహిస్తున్న శంఖారావ సభకు అందరూ తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు గౌస్‌పీర్, ఐఎంఎం నాయకులు జాకీర్‌హుస్సేన్, యూసఫ్ అలీఖాన్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరీ అలంకారంలో రేణుకా ఎల్లమ్మ



అనంతపురం కల్చరల్: శ్రావణమాస ముగింపు సందర్భంగా ఆదివారం స్థానిక జీసెస్‌నగర్‌లోని శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయంలో పెద్ద ఎత్తున పూజలు జరిగాయి. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీదేవిగా అలంకరించి ఆరాధించారు. ఈ సందర్భంగా లోక కల్యాణార్థం ఆలయంలో చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణస్వామి, సరిపూటి రమణ, రమేష్, మహిళా న్యాయవాది లహరి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నేడు ‘మీ-కోసం’

అనంతపురం న్యూసిటీ: నగరపాలక సంస్థలో సోమవారం ఉదయం 10.30 గంటలకు మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పీవీవీఎస్ మూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నగర ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలన్నారు.

వాసవీమాత విగ్రహ ధ్వంసం అమానుషం

- మండిపడ్డ ఆర్యవైశ్య సంఘాలు

అనంతపురం కల్చరల్: హిందూపురం నగరంలో వాసవీమాత విగ్రహాన్ని ధ్వంసం చేయడం అమానుష చర్య అని ఆర్యవైశ్య సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపా మచ్చానరసింహులుతో పాటు కొత్తూరు అమ్మవారి శాల నిర్వాహకులు నాగభూషణం, ఆంజనేయులు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. స్థల వివాదముంటే కోర్టు ద్వారా తేల్చుకోవాలే తప్ప ఇలా విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. అలాగే వాసవీసేవాదళ్ నాయకులు మంజునాథ్, పాతూరు వైశ్య సంఘం నాయకులు వాసవీమాత భజన మందిరం కూల్చివేతను పిరికిచర్యగా అభివర్ణిస్తూ, దోషులైన రెహమాన్, సాదిక్‌బాషాలను అరెస్టులతో ఆపకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఒత్తిడి లేని ప్రపంచం యోగాతోనే సాధ్యం

అనంతపురం కల్చరల్: ఒత్తిడి లేని ప్రపంచం యోగ, ధ్యానంతోనే సాధ్యమని పలువురు యోగా శిక్షకులన్నారు. మూడు రోజులుగా ‘అనంత’ వేదికగా సాగుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ శిక్షణ ఆదివారం ఘనంగా ముగిసింది. నాగరాజు, పొడమల రమేష్‌బాబు, సుబ్రమణ్యం తదితరులు శిక్షణలో వివిధ విషయాలను చర్చా పద్ధతి ద్వారా వివరించారు. మనసును ప్రాపంచిక విషయాలపై లగ్నం చేయకుండా ప్రశాంతంగా ఉంచడానికి వీలైన సుదర్శన క్రియా పద్ధతులను నేర్పించారు. అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపార వేత్తలు యోగాలో పాల్గొనడం ద్వారా చక్కటి సందేశం సమాజానికి అందిందని, దీనిని ఇంటి వద్ద నిత్యం అభ్యాసం చేయాలని సూచించారు.

నేడు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ గ్రామాలివే

అనంతపురం రూరల్: జొన్నలు, అలసందలు, రాగులు తదితర ప్రత్యామ్నా య పంటల విత్తన కాయలను సోమవారం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు, కాటిగానికాల్వ, కక్కలపల్లి గ్రా మాలకు పంపిణీ చేయనున్నట్లు మండ ల వ్యవసాయాధికారి వాసుప్రకాష్ ఆది వారం తెలిపారు. విత్తన కాయల కోసం రైతులు ఆధార్ కార్డుతోపాటు పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని డీసీఎంఎస్ కార్యాలయానికి రావాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు విత్తన కాయలు ఇవ్వరన్నారు.

క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలి

- జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



టేబుల్‌టెన్నిస్ కోర్టులను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం సప్తగిరి సర్కిల్: క్రీడాకారులు క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక అనంతపురం క్లబ్‌లో నూతన టేబుల్‌టెన్నిస్ బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనేకమంది క్రీడాకారులు క్రీడలతోపాటు చదువులోనూ ప్రతిభ చూపడం ద్వారా మెడిసిన్, ఇంజినీరింగ్‌లలో సీట్లను సాధించారన్నారు. ప్రస్తుతం జిల్లాకు చెందిన క్రీడాకారులు అన్ని క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. టేబుల్‌టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్‌సాహెబ్ మాట్లాడుతూ వచ్చే నెలలో రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్‌ను అనంతలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టేబుల్‌టెన్నిస్ క్రీడను జిల్లాలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అనంతపురం క్లబ్‌లోని పాత టేబుల్‌టెన్నిస్ కోర్టులను నసనకోట, ఉరవకొండ ప్రాంతాలకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం క్లబ్ సెక్రెటరీ గాంధీరెడ్డి, జాయింట్ సెక్రెటరీలు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, టేబుల్‌టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళీధర్‌రావు, కార్యదర్శి కేశవరెడ్డి పాల్గొన్నారు.

బకాయిలివ్వండి మహాప్రభో !

- అంగన్‌వాడీలకు అద్దె బకాయిల టెన్షన్
- 24 నెలలుగా రూ.1.20 కోట్లు అందని వైనం
- పట్టించుకోని అధికారులు



ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం

ధర్మవరంటౌన్:

అంగన్‌వాడీ కార్యకర్తలకు అద్దె బకాయిలు చుక్కలు చూపిస్తున్నాయి. చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్న అంగన్‌వాడీలకు ప్రతి నెల 1వ తేదీ వచ్చిందంటే గుండెల్లో దడ పుడుతోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 24 నెలలుగా రూ.1.20 కోట్లు అంగన్‌వాడీ కేంద్రాల అద్దె బకాయిల బిల్లులను ఐసీడీఎస్ అధికారులు మంజూరు చేయక పోవడంతో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి మరీ కార్యకర్తలు అద్దెలు చెల్లిస్తున్నారు. మరికొంత మంది అద్దెలు చెల్లించలేని వారు యజమానులతో ఖాళీ చేయమని వేధింపులు ఎదుర్కొంటున్నారు. ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తకు ఇప్పటి వరకు అద్దెల బకాయిలు రూ.60 వేల వరకు రావాల్సి ఉంది. పరిస్థితి తీవ్రత ఇంతగా ఉన్నా ఐసీడీఎస్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి నెలకొంది.

చాలీచాలని అద్దె

కేవలం మున్సిపాలిటీ పరిధిలో ఒక్కో అంగన్‌వాడీ భవనానికి రూ.2,500, మండల పరిధిలోని గ్రామాల్లో రూ.750 చొప్పున చెల్లిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నపాటి ఇళ్లను, రేకుల షెడ్‌లను అద్దెకు తీసుకుని అంగన్‌వాడీ సెంటర్‌లను నిర్వహిస్తున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ధర్మవరం పట్టణ, రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల పరిధిలో మొత్తం 464 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా కేవలం 69 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన మొత్తం 395 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇస్తున్న అరకొర అద్దె కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలలో కనీసం మరుగుదొడ్లు లేకపోవడం, ఎత్తు తక్కువగా ఉన్న షెడ్‌లలో కేంద్రాలను నిర్వహించడం వలన చిన్నారులు అవస్థలు పడుతున్నారు.

ఇబ్బందుల్లో కార్యకర్తలు

ధర్మవరం నియోజకవర్గంలో గత 24 నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు బిల్లులు మంజూరు కావడం లేదు. దీంతో అప్పులు తెచ్చి మరి కార్యకర్తలు అద్దెలు చెల్లిస్తున్నారు. చాలీచాలని వేతనంతో అవస్థలు పడుతున్న అంగన్‌వాడీలకు అద్దెల భారం గుదిబండగా మారుతోంది. దీనికి తోడు ప్రతి నెల ఇచ్చే టీఏ బిల్లులు, కాయగూరల బిల్లులు సైతం 5 నెలలుగా రావడం లేదని, 2 నెలలుగా వేతనాలు అందడం లేదని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆందోళన చేపడతాం



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ధర్మవరంలోనే ఇంత పెద్ద మొత్తంలో అద్దె బకాయిలు ఉన్నాయి. దీనివల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే అద్దెలు చెల్లించాలి. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తాం.

–జేవీరమణ, సీఐటీయు నాయకులు

బకాయిలు చెల్లిస్తాం



ధర్మవరం ఐసీడీఎస్ కార్యాలయ పరిధిలో ఇప్పటి దాకా 24 నెలల అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలు బకాయిలు ఉన్న మాట వాస్తవమే. ఉన్నతాధికారులు బడ్జెట్‌ను విడుదల చేశారు. రూ.1.20 కోట్ల బకాయిలను నెలలోగా చెల్లించేలా చర్యలు చేపడుతున్నాం.

–పద్మావతి, సీడీపీవో, ధర్మవరం

బ్లూకోట్స్ వాహనాలు ప్రారంభం

ఎస్కేయూ: వర్సిటీ పరిధిలో గస్తీ పెంచడానికి బ్లూకోట్స్ వాహనాలు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్ కుమార్ సూచనల మేరకు బ్లూకోట్స్ వాహనాలు ఆదివారం ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఇటుకలపల్లి ఎస్ఐ నాగభూషణం, ఏఎస్ఐ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

'హోదా ఇవ్వకుండా మోసం చేశారు'

అనంతపురం రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి మోసం చేశాయని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ సదాశివారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క విధమైన ప్రేమను ఒలక బోస్తూ ఏపీకి మొండి చేయి చూపిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక హోదాకై పోరాటం చేయకుండా హోదా ఏమైన సంజీవినా అంటూ హేళనగా మాట్లాడి.. ప్రత్యేక ప్యాకేజీనే మేలంటూ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదాపై పోరాటం చేసిన పార్టీకే నంద్యాలలో ఓటు వేయాలని ఆయన ఓటర్లకు పిలుపు నిచ్చారు. సాకే నరేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లోపు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే మోది, బాబు జోడీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న సదాశివారెడ్డి

'మండలానికో కాలేజీ ఏర్పాటు చేయాలి'

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్స్ సాధన వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం స్థానిక కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపారు. పాఠశాల సహాయకులకు జూనియర్స్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించేందుకు అడ్డంకిగా మారిన 223 జీఓను రద్దుచేసి 302ను జీఓను పునరుద్ధరించాన్నారు. పాఠశాల, మాధ్యమిక, ఉన్నత విద్యను ఒకేశాఖగా మార్చాలనీ, 371డీని మార్పు చేసి జిల్లా యూనిట్‌గా జేఎల్ పదోన్నతులు కల్పించాలని కోరారు. జేఎల్ నుంచి డీఎల్ పదోన్నతులు పొందడానికి అడ్డంకులను తొలిగించాలని, నియోజకవర్గానికో డెప్యూటీ డీఈఓ, మండలానికి రెండు ఎంఈఓ పోస్టులు కేటాయించాలని విన్నవించారు. నేరుగా చేపట్టే ఉపాధ్యాయ నియామకాల్లో పదోన్నతులకు 70:30 నిష్పత్తి పాటించాలన్నారు. ప్రతి జిల్లాలో 5 డైట్ కళాశాలలను ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపారు. అనంతరం జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్స్ సాధన తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. వి. గురు మునికృష్ణను అధ్యక్షుడిగా, బి. శివశంకరయ్య, ఈ. గోవిందు, హెచ్. ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, మురళీ, అస్లాంబాషా, స్వర్ణలత, శేషప్ప, కె. బసవరాజు, బి. వెంకటరాముడు, అనంతయ్య, సిరాజుద్దీన్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశులు, జయరామిరెడ్డి, ప్రభాకర్, రామన్న, నాగేంద్ర, కులశేకర్‌రెడ్డి, అశోక్, గోవిందు, శివశంకరయ్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎం అసోసియేషన్ జయరామిరెడ్డి

విద్య/ ఉద్యోగ సమాచారం

స్పాన్సర్ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

జేఎన్‌టీయూ: ఎంటెక్, ఎంఫార్మసీ స్పాన్సర్ సీట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 26న తుడిగడవుగా నిర్దేశించినట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ తెలిపారు. జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల, జేఎన్‌టీయూ పులివెందుల కళాశాలలోని ఎంటెక్ సీట్లు కేటాయిస్తారు. సీట్లు కేటాయింపులో ప్రాధాన్యతాక్రమాన్ని పాటించనున్నారు. గేట్, జీప్యాట్‌లో అర్హత సాధించిన వారికి తొలి ప్రాధాన్యత, ఏపీపీజీఈసెట్–2017లో అర్హత సాధించిన వారికి రెండో ప్రాధాన్యత ఇస్తారు. స్పాన్సర్ సీట్లు అడ్మిషన్ పొందేవారికి ఎలాంటి స్కాలర్‌షిప్, స్టైఫండ్ రావని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

అనంతపురం జేఎన్టీయూలో స్పాన్సర్ సీట్లు అందుబాటులో...

ఎంటెక్ – స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ , కంప్యూటర్ ఎయిడెడ్ అండ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, పవర్ అండ్ ఇండస్ట్రియల్ డ్రైవ్స్, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషనింగ్, ఎనర్జీ సిస్టమ్స్, డిజిటల్ సిస్టమ్స్ కంప్యూటర్స్ ఎలక్ట్రానిక్స్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ సిస్టమ్స్, కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ప్రొడక్ట్ డిజైన్, అడ్వాన్స్‌డ్ ఇంటర్నల్ కంబ్యూషన్ ఇంజిన్స్, రిలైబులిటీ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలజెన్స్, నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్సెస్ అండ్ ఇంజినీరింగ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ సిస్టమ్స్, క్వాలిటీ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్, వీఎల్‌ఎస్ఐ డిజైన్ సిస్టమ్స్, ఎంబీడెడ్ సిస్టమ్స్ – ఒక్కో విభాగానికి 7 సీట్లు చొప్పున కేటాయించారు.

పులివెందుల ఇంజినీరింగ్ కళాశాలలో..

ఎంటెక్ –ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, సీఏడీ/ సీఏఎం, డిజిటల్ ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్ సిస్టమ్స్, కంప్యూటర్ సైన్సెస్ ఇంజినీరింగ్ – ఒక్కో విభాగానికి 7 సీట్లు చొప్పున కేటాయించారు.

జేఎన్‌టీయూఏ– ఓటీఆర్ఐ..

ఎంఫార్మసీ– ఫార్మాసూటికల్స్, ఫార్మాసూటిక్స్, ఫార్మాకాలజీ, ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ – ఒక్కో విభాగానికి 7 సీట్ల చొప్పున కేటాయించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

అనంతపురం సెంట్రల్: ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని ఏపీటీఓఏ కార్యాలయంలో ఆ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం, నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడుగా సూర్యనారాయణ (హెచ్‌ఎన్ఎస్ఎస్ కార్యాలయం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటరమణ (ఆర్‌అండ్‌బీ ఈఈ కార్యాలయం), వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు (ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయం, ఉరవకొండ), కార్యదర్శిగా అబ్దుల్ ఖలీమ్ (ఈఈ పీఆర్ఐ డివిజన్), ట్రెజరర్‌గా శ్రీనివాసులు (ఎస్ఐ పీహెచ్ కార్యాలయం), జాయింట్ సెక్రటరీగా రవీంద్రనాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంవీఎన్ ప్రసాద్ (హెచ్చెల్సీ, ఎస్ఈ కార్యాలయం) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీడీపీకి ఓట్లు అడిగే హక్కులేదు

- ఎన్ఐవీ రాష్ట్ర అధ్యక్షుడు టి.రామన్న

అనంతపురం అర్బన్: అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని టీడీపీకి నంద్యాల ఎన్నికల్లో ఓట్లు అడిగి హక్కు లేదని ఏపీ నిరుద్యోగుల ఐక్యవేదిక (ఎన్ఐవీ) రాష్ట్ర అధ్యక్షుడు టి.రామన్న ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక వేదిక కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా యువత భవిష్యత్తుతో చెలగాటం అడుతోందన్నారు. ఒక్క నిరుద్యోగికీ నిరుద్యోగ భృతి చెల్లించిన పాపాన పోలేదని దుమ్మెత్తిపోశారు. బాబు వస్తే జాబు వస్తుంది, ఇంటికో ఉద్యోగమన్న హామీని తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. ఇలాం టి ప్రభుత్వానికి నంద్యాల ఎన్నికల్లో నిరుద్యోగులు, యువత, విద్యార్థుల ఓట్లను అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్, నాయకులు జీవన్, రవీంద్ర, సంతోశ్, ప్రవీణ్, నితిన్, భీమేశ్ పాల్గొన్నారు.

బిందు సేద్యం బంద్


డ్రిప్ ద్వారా కర్బూజ సాగు

- ‘జీఎస్టీ’తో 50 రోజులుగా ఆగిన సూక్ష్మ సేద్య పరికరాల మంజూరు

అనంతపురం అగ్రికల్చర్:

జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ(వస్తు సేవల పన్ను) కారణంగా డ్రిప్, స్ప్రింకర్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది. ఫలితంగా బిందు సేద్యం బంద్ అయింది. ఈ పరికరాలపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి రావడం, ఆ భారం ఎవరు భరించాలనే విషయంపై స్పష్టత లేకపోవడం వల్ల డ్రిప్ కంపెనీలు మెటీరియల్ సరఫరా నిలిపేశారు. దీంతో ఏపీఎంఐపీ(ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు) అధికారులు 50 రోజులుగా ఒక్క రైతుకు కూడా యూనిట్లు మంజూరు చేయలేదు. అసలే వర్షాలు లేక, భూగర్భజలాలు అడుగంటిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో డ్రిప్ యూనిట్లు అపేయడం రైతులకు చాలా ఇబ్బందికరంగా మారింది. జీఎస్టీ భారం నుంచి రైతులకు ఉపశమనం కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా సూక్ష్మసాగు సేద్యం పరికరాల విషయాన్ని అందులో పొందుపరచకపోవడంతో అయోమయం నెలకొంది. ఈ పరిస్థితుల్లో రూ.లక్ష విలువ చేసే పరికరాలపై రూ.18 వేలు జీఎస్టీ భరించేది రైతులా, కంపెనీలా, ప్రభుత్వమా అనే దానిపై స్పష్టత లేదు. ఇప్పటివరకు రూ.లక్ష విలువైన పరికరాలపై వ్యాట్ రూపంలో 5 శాతం పన్ను విధిస్తున్నా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ వచ్చింది. అయితే ఇపుడు వ్యాట్‌ను రద్దు చేసి 18 శాతం జీఎస్టీ వర్తింపజేశారు. అయితే దానిని ఎవరు చెల్లించాలనే దానిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వలేదు.

జీఎస్టీ రైతులే భరించాల్సి వస్తే...

సూక్ష్మసాగు పరికరాలపై జీఎస్టీని రైతులే చెల్లించాల్సి వస్తే మాత్రం వారిపై కోట్లాది రూపాయల అదనపు భారం పడనుంది. ఏపీఎంఐపీ ద్వారా ప్రస్తుతం ఒక్కో రైతుకు రూ.2 లక్షల విలువైన డ్రిప్ పరికరాలు అందజేస్తున్నారు. ఆ ప్రకారం జీఎస్టీ రైతులే చెల్లించాల్సి వస్తే రూ.లక్షకు రూ.18 వేలు చొప్పున రెండు లక్షలకు రూ.36 వేలు అదనపు భారం అన్నదాతలు మోయాల్సి వస్తుంది. అందులో ఇప్పటివరకు ప్రభుత్వం భరిస్తున్న 5 శాతం మినహాయించినా లక్షకు రూ.13 వేలు చొప్పున రెండు లక్షల విలువైన పరికరాలకు రూ.26 వేలైనా చెల్లించాల్సి ఉంటుంది. జిల్లావ్యాప్తంగా చూస్తే రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్ల దాకా అన్నదాతలపై అదనపు భారం పడుతుంది. ఈ పరికరాలకు రాయితీపోనూ తాము చెల్లించే సొమ్ముకన్నా జీఎస్టీ భారమే అధికమయ్యేలా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమపై భారం వేయకుండా త్వరిగతిన ఉత్తర్వులు ఇచ్చి డ్రిప్ యూనిట్లు సకాలంలో అందించాలని కోరుతున్నారు. ఈ ఏడాది కనీసం 20 వేల మంది రైతులకు 31,750 హెక్టార్లకు సరిపడా డ్రిప్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో జీఎస్టీ భారం తలనెప్పిగా తయారైంది. కాగా, ఈ భారం ఒకరిపైనే పడకుండా కంపెనీలు, ప్రభుత్వం, రైతులు అందరూ భరించేలా త్వరలో డ్రిప్ యూనిట్ల ధరలు కాస్త మార్పు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద రైతులపై జీఎస్టీ భారం అంతో ఇంతో పడే ప్రమాదమైతే పొంచి ఉన్నట్లేనని అధికారులు కూడా భావిస్తున్నారు.

వారోత్సవాలలో ఏపీఎంఐపీ

జీఎస్టీ కారణంగా డ్రిప్ యూనిట్ల మంజూరు, బిగింపు ప్రక్రియ ఆపేసిన ఏపీఎంఐపీ అధికారులు వారోత్సవాలు, పరిశీలన పేరుతో వేరే పనులు చేస్తున్నారు. రైతుల గడప వద్దకే డ్రిప్ రిజిస్ట్రేషన్లు అంటూ గతనెల 10 నుంచి 15వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ల వారోత్సవం చేపట్టారు. ఇందులో 12 వేల రిజిస్ట్రేషన్లు రావడంతో వాటిని క్షేత్రస్థాయిలో ప్రాథమికంగా పరిశీలించేందుకు గత నెల 24 నుంచి 29వ తేదీ వరకు పీఆర్ఆర్ వారోత్సవాలు నిర్వహించారు. ఇపుడు ఆమ్లచికిత్స, ఫర్టిగేషన్, నిర్వహణ తదితర అంశాలను తీసుకుని ముందుకు పోతున్నారు. ఆగస్టు 5న ఢిల్లీలో నిర్వహించే జీఎస్టీ కౌన్సిల్ మీట్‌లో స్పష్టత వస్తుందని పీడీ ఎం.వెంకటేశ్వర్లు చెబుతూ వచ్చినప్పటికీ అందులో సూక్ష్మసాగు పరికరాల అంశం ప్రస్తావనకే రాలేదు. దీంతో ఉద్యానశాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే స్పష్టత వస్తుందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

బళ్లారి రాఘవ నట జీవితం ఆదర్శప్రాయం

- పురస్కారాల ప్రదానోత్సవంలో వక్తలు


బళ్లారి రాఘవ అవార్డులు అందుకున్న రాముడు, సంగాల నారాయణస్వామి

అనంతపురం కల్చరల్: తెలుగు రంగ స్థలానికి విశేష కీర్తిని తెచ్చిన బళ్లారి రాఘవ నటజీవితం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అన్నారు. బళ్లారి రాఘవ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి స్థానిక లలిత కళాపరిషత్తులో ఘనంగా నిర్వహించారు. ఎల్కేపీ కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరిషత్తు అధ్యక్షుడు మేడా సుబ్రమణ్యం, జనప్రియ కవి ఏలూరు ఎంగన్న, ఇస్కాన్ స్థల దాత డాక్టర్ కేశన్న తదితరులు ప్రసంగించారు. జిల్లా రంగస్థల ఖ్యాతిని అంతర్జాతీయ బాట పట్టించిన బళ్లారి రాఘవ నాటక రంగ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన పేరిట మరిన్ని కళాప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం బళ్లారి రాఘవ పేరిట ఇచ్చే రాష్ట్రస్థాయి అవార్డును సీనియర్ రంగస్థల నటుడు రాముకు, జిల్లా స్థాయి అవార్డును సంగాల నారాయణస్వామికి అందించారు. వీరికి నగదు బహుమతితోపాటు శాలువ, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన కళాకారులతోపాటు బీఎస్ఎన్ఎల్ రాజశేఖరరెడ్డి, డాక్టర్ అక్బర్‌సాహెబ్, మల్లేశ్వరయ్య తదితరులు అవార్డు గ్రహీతలను గజమాలలతో సత్కరించారు.

నవ్వుల జల్లు.. చల్ మోహనరంగ

అనంతరం బళ్లారి సమత సాహితీ సంస్థ కళాకారులు రామాంజనేయులు దర్శకత్వంలో ప్రదర్శించిన ‘చల్ మోహన రంగ’ హాస్యనాటిక అందరినీ కడుపుబ్బా నవ్వించింది. అందరూ తమదైన నటనతో ఆకట్టుకున్నారు. నాట్యాచార్యులు పట్నం శివప్రసాద్, వరప్రసాద్, కొండయ్య, అస్లాం, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చల్ మోహనరంగా నాటకంలో ఓ సన్నివేశం

గాంధీ కుటుంబంతోనే దేశాభివృద్ధి : కోటా

అనంతపురం సెంట్రల్: గాంధీ కుటుంబంతోనే దేశాభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యనారాయణ అన్నారు. దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోటా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నోట్ల రద్దు, జీఎస్టీతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాడని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అథోగతిపాలు చేస్తున్నాడని విమర్శించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు.

త్రిసభ్య కమిటీ నివేదిక మేరకే తదుపరి చర్యలు

- గోపాలమిత్రల వివాదంపై ఏపీ ఎల్‌డీఏ సీఈవో కొండలరావు


డాక్టర్ ఈడీ కొండలరావు

అనంతపురం అగ్రికల్చర్: వరుసగా రెండు నెలల పాటు విధులకు హాజరు కాకపోవడం, నెలసరి నివేదికలు సమర్పించని కారణంగా తొలగించిన 67 మంది గోపాలమిత్రల విషయంలో తదుపరి చర్యలు త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు తీసుకుంటామని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ (ఏపీ ఎల్‌డీఏ) సీఈవో డాక్టర్ ఈడీ కొండలరావు తెలిపారు. ఆదివారం జిల్లాకు వచ్చిన ఆయన రూరల్ మండలం మన్నీల గ్రామంలో డీఎల్‌డీఏ చైర్మన్ ఎ.రాధాక్రిష్ణయ్య, ఈవో ఎన్.తిరుపాలరెడ్డి, గ్రామస్తులతో కలిసి వర్షాల కోసం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ‘సాక్షి’తో ఫోన్‌లో మాట్లాడారు. గోపాలమిత్రల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ జిల్లాకు వచ్చి బాధిత గోపాలమిత్రులు, ఇతర అధికారులతో మాట్లాడి నివేదిక సమర్పించిందన్నారు. అందులో ఏముందనే విషయం వెల్లడి కాలేదన్నారు. నివేదిక వస్తే దానికి అనుగుణంగా ముందుకు పోతామని చెప్పారు. అయితే ప్రస్తుతానికి ఆ నివేదికతో పని లేకుండా ఇటీవల డీఎల్‌డీఏ, ఏపీ ఎల్‌డీఏ తీర్మానం మేరకు కొత్తగా 30 మంది గోపాలమిత్రలను తీసుకున్నామన్నారు. తొలగించిన 67 మందిని విధుల్లోకి తీసుకోవాలని నివేదిక వస్తే ఖాళీలు ఉన్నందున తప్పనిసరిగా అందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

- పైలెట్ ప్రాజెక్టుగా సుబాష్‌రోడ్డు
- ట్రాఫిక్ అధికారులతో ఎస్పీ అశోక్‌కుమార్


ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సమీక్షిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం సెంట్రల్: జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఆయన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసుల పాత్రపై పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ అధికం అవుతుండటంతో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య జఠిలం అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా సుభాష్‌రోడ్డును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రహదారిపై వాహనాలు రాకపోకలు సులువుగా సాగేందుకు అనువైన మార్గాలను ఎంపిక చేసుకుని కార్యాచరణకు దిగాలన్నారు. ఆ దిశగా వాహన చోదకులను సమాయత్తం చేయాలన్నారు. సెల్లార్‌లోనే వాహనాలను పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల వద్ద ఎలాపడితే అలా వాహనాలు పార్క్ చేయకుండా పార్కింగ్ ప్రాంతాలను సూచించారు. క్లాక్‌టవర్, సప్తగిరి, శ్రీకంఠం, తాడిపత్రి బస్టాండ్, పాతవూరు, ఎన్‌టీఆర్ కూడలి తదితర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సులువుగా సాగేందుకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం కార్పొరేషన్ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే వినాయక చవితి వేడుకల్లో భాగంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా గణేష్ ప్రతిమల ఏర్పాటు, ఇతర కార్యకలాపాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, జాన్‌జోసఫ్, సతీష్, వీరేష్, బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది : ఎస్పీ

జిల్లాలో రోడ్డు భద్రత కోసం పోలీసులు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలను ఇస్తుండటంతో దానిని కొనసాగించనున్నట్లు ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. గత వారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన స్పెషల్‌డ్రైవ్ వివరాలను ఆదివారం ఆయన ఒక ప్రకటనలో వివరించారు. హెల్మెట్ లేకుండా వెళ్తున్న 7,151 మందికి, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న 4,140 మందికి కౌన్సెలింగ్ చేశామన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన 225 మందిపై, త్రిబుల్ రైడింగ్ చేసిన 871 మందిపై, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపిన 1,155 మందిపై, పరిమితికి మంచి ప్రయాణికులకు ఎక్కించుకుని వెళ్తున్న 624 మంది ఆటోడ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రహదారులపై ఇబ్బందులు తలెత్తినా, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నా వెంటనే డయల్ 100, 99898 19191 వాట్సాప్ నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

దత్తత గ్రామంలో అభివృద్ధి...

'గుండు'సున్నా!



మేథోసంపత్తితో కూడిన రాజకీ
లు నెరపడంలో ఆయన సిద్ధహ
సాధారణ కుటుంబ నుంచి వచ్చి
రాజకీయ ఉద్ధండులను సైతం
బుట్టలో వేసుకుని వరుసగా మ
ఎమ్మెల్సీగా హ్యా ట్రిక్ సాధించి
ఆయన సొంతం. రాష్ట్ర విభజన
అనంతరం తన రాజకీయ భవి
త్తును కాపాడుకునేందుకు
టీడీపీలో చేరిన ఆయన.. ఆ పా
భావజాలాన్ని కూడా బాగా
వంటబట్టించుకున్నారు. రెండేళ్ల
దత్తతకు తీసుకున్న మున్సిపాలి
సాధించిన ప్రగతి అంటూ ఏదీ
గుండుమల తిప్పేస్వామి ప్రత్యే

నియోజకవర్గం	:	మడకశిర
పట్టణం	:	మడకశిర మున్సిపాలిటీ
మున్సిపాలిటీలో మొత్తం జనాభా	:	21,695
పురుషులు	:	10,931
స్త్రీలు	:	10,764
మొత్తం ఓటర్లు	:	15,652
పురుష ఓటర్లు	:	7,744
మహిళా ఓటర్లు	:	7,908
మొత్తం వార్డులు	:	20

మడకశిర మున్సిపాలిటీపరిధిలోని గ్రామాలు :
మడకశిర టౌన్, ఆదిరెడ్డిపాళ్యం, బేగార్లపల్లి, అక్కంపల్లి, ఎ గొల్లహట్టి, మాకేరొప్పం, మల్లినాయకనపల్లి, చౌటిపల్లి, వడ్రపాళ్యం, చీపులేటి, దాసరబండ.

దత్తత తీసుకున్నది : ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



కొత్తమసీదు పరిసర ప్రాంతంలో డ్రైనేజీలు సక్రమంగాలేక లోపించిన పరిశుభ్రత

శంకుస్థాపనకే పరిమితమైన మడకశిర నూతన మున్సిపల్ కార్యాలయ భవనం



- సమస్యలతో మడకశిర మున్సిపాలిటీ సతమతం
- మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విఫలం

మేజర్ పంచాయతీగా ఉన్న మడకశిర 2012, ఆగస్టు 22న మున్సిపాలిటీగా మారింది. 2015లో మడకశిర మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానంటూ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దత్తత తీసుకున్నారు. రెండేళ్లు కావస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రస్తుతం ప్రధానంగా రూ.42కోట్లతో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. మరో రూ.40కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రధానమైన ఈ రెండు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ఎమ్మెల్సీ తిప్పేస్వామి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు.

ఎటు చూసినా మురుగు నీరు

ప్రధానంగా మడకశిరలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. డ్రెయినేజీలు పూడికతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్లపైకి చేరుకుంటోంది. ఉన్న డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో ఆయా ప్రాంతాలు దుర్వాసన వెదజల్లుతుంటాయి. సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తానంటూ హామీనిచ్చిన ఎమ్మెల్సీ... నేటికీ దీనిని కార్యరూపంలోకి తీసుకురాలేదు.

మౌలిక వసతులూ కరువే..

మడకశిర పట్టణానికి వారానికి ఒక్కసారి మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అది కూడా అరకొరగానే ఉంటుంది. వీధిదీపాలు సైతం పూర్తి స్థాయిలో లేవు. ప్రధాన రహదారులకే వీధి దీపాలు ఉన్నాయి. పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీల్లో కనీస సౌకర్యాలు లోపించాయి. ఈ కాలనీలో సీసీ రోడ్ల ఏర్పాటు కలగానే మిగిలింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు మచ్చుకైనా కానరావు. డంపింగ్ యార్డు లేక చెత్తాచెదారాన్ని పెద్ద వంకలో డంప్ చేస్తున్నారు. శ్మశాన వాటికలు లేక మృతదేహాలను ఖననం చేసేందుకు పలు వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దత్తత గ్రామం అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికుల్లో అసహనం వ్యక్తమవుతోంది.

మడకశిర మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన సమస్యలు

- తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వారానికి ఒక రోజు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.
- మడకశిర పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. పాతకాలం డ్రెయినేజీలు కావడంతో శిథిలమై చెత్తాచెదారంతో నిండి ఉంటున్నాయి. మురికినీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉంటుంది.
- మడకశిర మున్సిపాలిటీకి డంపింగ్‌యార్డు లేదు. చెత్తాచెదారాన్ని పట్టణ సమీపంలోని పెద్ద వంకలోకి డంప్ చేస్తున్నారు.
- మడకశిర పట్టణానికి సరైన శ్మశాన వాటిక కూడా లేదు. మృతదేహాలను ఖననం చేసేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- మడకశిర పట్టణంలో కుక్కలు, దోమల బెడద తీవ్రంగా ఉంది. దోమల నివారణకు ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు.
- పట్టణ శివారులో ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీల్లో మౌలిక వసతులు లోపించాయి.
- పట్టణంలో వారపు సంతను రోడ్డుపైనే నిర్వహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



డంపింగ్‌యార్డు లేకపోవడంతో చెత్తాచెదారాన్ని పెద్దవంకలోకి డంప్‌చేసిన మున్సిపల్ అధికారులు

ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి ఇచ్చిన హామీలు

- రూ.60కోట్లతో మడకశిర పట్టణ సుందరీకరణ
- పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు
- ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతంలోకి వారపు సంత మార్పు
- ప్రధాన రోడ్డుకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
- మున్సిపల్ కార్యాలయానికి కొత్త భవన నిర్మాణం
- ప్రతి వీధిలో సీసీ రోడ్ల ఏర్పాటు
- పట్టణానికి రింగ్ రోడ్డు ఏర్పాటు
- తాగునీటి సమస్య లేకుండా చర్యలు
- ప్రతి స్టాండులో కూడా సులభ్ కాంప్లెక్ ఏర్పాటు
- శ్మశానవాటిక సమస్య పరిష్కారం

ఈ సమస్యలు ఏవీ నేటికీ పరిష్కారం కాలేదు.

తాగునీటి సమస్య తీవ్రం



పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వారానికి ఒక రోజు కూడా తాగు నీరు సరఫరా కావు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవ చూపిస్తారని ఆశపడ్డాం. – **అహమ్మద్ ఆలీ, మడకశిర**

కనీస సౌకర్యాల్లేవు



ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దత్తతకు తీసుకున్న మడకశిరలో కనీస సౌకర్యాలు లేవు. ప్రధానంగా దోమల బెడద తీవ్రంగా ఉంది. డ్రెయినేజీలు సక్రమంగా లేవు. యూజీడీ ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. కానీ ఆ దిశగా పనులు ప్రారంభం కాలేదు. – **విశ్వనాథ్‌గుప్త, మడకశిర**



యా
స్తుడు!
చ్చినా..
తన
మూడు సార్లు
న రికార్డు
ర
ష్య
ర్టీ
క్రితం తాను
టీ పరిధిలో
లేదు, అదే ఎమ్మెల్సీ
కత. – మడకశిర:

రోడ్లు లేక ఇబ్బంది



బేగార్లపల్లి గ్రామం లో పూర్తి స్థాయిలో సీసీరోడ్లను ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షాకాలంలో వీధులన్నీ బుర దమయమ వుతు
. దత్తతకు తీసుకున్న
ల అభివృద్ధిని ఎమ్మెల్సీ
మల తిప్పేస్వామి
కోవడం లేదు.
ప్ప, బేగార్ల
డకశిర

✦ 'సా' అక్షరం సెంటిమెంట్‌గా మారింది
✦ రూ. 75తో కార్మికుడిగా జీవితం మొదలు పెట్టా
✦ అభిమానులతో కళాతపస్వి కె. విశ్వనాథ్ ముఖాముఖి

ప్రేక్షకులే దేవుళ్లు



మాట్లాడుతున్న కె.విశ్వనాథ్

తాడిపత్రి టౌన్: తనకు ప్రేక్షకులే దేవుళ్లని, వారి ఆదరణతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు కళాత పస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె. విశ్వనాథ్ పేర్కొన్నారు. తాడిప త్రిలోని స్నేహ భారతి సంగీత శిక్ష ణాలయం, అన్నమయ్య సంకీ ర్తన సేవా సమితి ఆధ్వ ర్యంలో అశోక్ పిల్లర్ సమీపంలో ఉన్న రంగన్న ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వ హించిన ఏకాదశ అన్నమయ్య పంచ శతగీత గళార్చన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లా డుతూ.. బారతీయ సంస్కృతి, సంగీతం, సాంప్ర దాయాలతో కూడిన సినిమాలు అంటే తనకు మహా ఇష్ట మని పేర్కొన్నారు. ఈ అంశాలే ప్రధాన ఇతివృత్తంగా పలు సినిమాలకు దర్శకత్వం చేసినట్లు గుర్తు చేశారు. తనకు 'సా' అనే అక్షరం సెంటిమెంట్ అని, అందుకే తాను దర్శకత్వం వహించిన సినిమాలకు మొదటి అక్షరం సా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకున్నట్లు వివ రించారు. అన్ని సినిమాలు ప్రేక్షకుల గుండెలో చెరగని ముద్ర వేశాయన్నారు. శంకరాభరణం సినిమా తన తల్లిదండ్రులకు అంకితమని అన్నారు.

తాడిపత్రికి చెందిన మూల నారాయణస్వామికు మద్రాసులో వాహిని స్టూడియో ఉండేదని గుర్తు చేశారు. అక్కడే తన ఓ కార్మికుడిగా సినీ జీవితం రూ. 75తో ప్రారంభమైందన్నారు. తనకు ఈ అవకాశమిచ్చిన నారాయణస్వామిని జీవితంలో మరచిపోలేనని, ఆయన పుట్టి పెరిగిన తాడిపత్రి అన్నా తనకు గౌరవ మని అన్నారు.

శంకరాభరణం, సప్తపది, స్వాతిముత్యం... వంటి సినిమాలు తీయాలని అభిమానుల కోరికను ఆయన సుతిమెత్తగా తిరస్కరించారు. ఇప్పట్లో తాను సినిమాలు తీయలేనన్నారు. ప్రస్తుత దర్శకుల వైఖరిపై ప్రేక్షకులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. వారి ఇబ్బందులు వారికి ఉంటాయని, ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. స్నేహభారతి సభ్యులను, అభిమానులను అభినందించారు. కార్యక్రమంలో స్నేహ భారతి సంగీత శిక్షణాలయ సభ్యులు గంగాధర్, మహేష్‌స్వామి, రఘు రామ్, శేషాఫణి, బాలసుబ్రహ్మణ్యం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రాయల ఉత్సవాలు లేనట్లే!



కొండపై శిథిలావస్థలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం



లక్ష్మీనరసింహస్వామి గర్భగుడి

• నిధులు విడుదలకు సుము ఖంగా లేని ప్రభుత్వం
• అతీగతి లేని అమాత్యుల హామీ
• మారని పెనుకొండ రూపురేఖలు
• దయనీయ స్థితిలో చారిత్రక కట్టడాలు


పెనుకొండ: విజయనగర సామ్రాజ్యా నికి రెండవ రాజధానిగా వెలుగొందిన పెనుకొండ... క్రమంగా నాటి వైభవాన్ని కోల్పోతోంది. శ్రీకృష్ణదేవరాయల నుంచి పలువురు రాజులు, చక్రవర్తులు పాలించిన దుర్గంలో నాటి ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయి. పెనుకొండలో రిత్రక సంపదను కాపాడేందుకు 2008లో అప్పటి గ్రెస్ ప్రభుత్వం ప్రతియేటా రాయల పట్టాభిషేక మహో లకు తెరలేపింది. విజయనగర రాజుల వైభవాన్ని నేటి కి తెలియజేసే విధంగా ప్రతి ఏటా ఆగస్టులో శ్రీకృష్ణదేవ ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ ఈ ఉత్సవాలు నిర్వహించే 2014 తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాయల లు కళ తప్పాయి. అర్భాటాలకే ప్రాధాన్యమిస్తూ.. తిక కళావైభవాన్ని కనుమరుగు చేస్తూ వచ్చారు. ల నిర్వహణకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం నంగా వ్యవహరిస్తూ వస్తుండడంతో గత ఏడాది గ్రెస్ నాయకులు భిక్షాటన చేసి ఉత్సవాలు సేందుకు సిద్ధమయ్యారు. దీంతో తన పరువు కాపాడుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసా రథి నానా తిప్పలు పడి, ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకుని ఉత్సవాలను మమ అనిపించారు. ఈ ఏడా ది రాయల ఉత్సవాల నిర్వహణపై స్పష్టత లేకుండా పోయింది.

కనుమరుగవుతున్న చారిత్రక కట్టడాలు

గుప్తనిధుల తవ్వకాలకు పెనుకొండ దుర్గం అడ్డాగా మారింది. రాత్రి పూట ఇష్టారాజ్యంగా కొండ పైభాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు సాగిస్తున్నారు. ఇటీవల చాలా మందిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. అయినా ఈ దందా ఆగడం లేదు. దుండగుల చర్యలతో కొండపై చారిత్రక కట్టడాలు కనుమరుగవుతున్నాయి.

దయనీయ స్థితిలో కట్టడాలు

పెనుకొండ దుర్గంపైకి రూ. 5.5కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఇది అసంపూర్తిగా ఉండిపోయింది. కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కోట కింద ఉన్న కట్టడాలు దయనీయస్థితికి చేరుకున్నాయి. వీటి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. కొండ పైభాగంలో లక్ష్మీనర సింహస్వామి ఆలయాన్ని జీర్ణోద్ధారణ గావించడంతో పాటు ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ నిర్మాణానికి ఇస్కాన్ ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఈ పనులకు స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసారథి భూమిపూజ కూడా చేశారు. ఆలయ నిర్మిత ప్రాంతాలను చదను చేశారు. ఇక్కడితో ఈ పనులు ఆగిపో యాయి. కమీషన్ల కోసం స్థానికంగా ఉంటున్న కొందరు నేతల ఒత్తిళ్ల ప్రభావం కారణంగానే ఈ పనులు ఆగిపోయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఆదరణ కరువైన పెనుకొండ కోట

అటకెక్కిన నాటి హామీలు

2014లో రాయల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, ఎమ్మెల్యే బీకే.పార్థసారథి మాట్లాడుతూ.. పెనుకొండ కొండపై పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేప ట్టనున్నట్లు హామీనిచ్చారు. ఇందుకు గాను రూ. కోట్లలో నిధులు మంజూరు చేస్తామంటూ నమ్మబలికారు. ఈ హామీలు నమ్మిన స్థానికులు పులకించిపోయారు. ఇక పెనుకొండ రూపురేఖలు మారిపోతాయని ఆశించారు. చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం సంతరించుకుంటుందని సంబరపడ్డారు. అయితే ఇది ఎంతో కాలం నిలవలేదు. ప్రజాప్రతినిధులు ప్రకటించినట్లు అభి వృద్ధి పనులకు సంబంధించి ఒక్క పైసా నిధులు కూడా మంజూరు చేయలేకపోయారు. ఆఖరుకు హామీలు ఇచ్చిన పాల కులు కొండ వైపు తిరిగి చూడలేదు. ఈ నెలలో చేపట్టాల్సిన రాయల ఉత్సవాలకు నిధులు విడుదలకు ప్రభుత్వం సుము ఖంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో ఉత్సవాలపై నిర్వహణపై నీలి నీడలు కమ్ముకున్నాయి.




పట్టణంలోని కృష్ణదేవరాయల విగ్రహం

సస్యరక్షణతో తెగుళ్లకు అడ్డుకట్ట



- సకాలంలో చీడపీడల నివారణతో దిగుబడి అధికం
- ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఇది సరైన సమయం
- ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త బి.రవీంద్రనాథరెడ్డి



అనంతపురం అగ్రికల్చర్:

ఖరీఫ్‌లో పంటలకు ఆశించిన చీడపీడలు, తెగుళ్లు నివారించుకుంటే దిగుబడి అధికంగా వస్తుందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రవీంద్రనాథరెడ్డి సూచించారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే తెగుళ్లు నివారించుకోవచ్చన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఇది సరైన సమయం అని, పొలాలు బీళ్లుగా పెట్టుకోకుండా పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు.

సస్యరక్షణ చర్యలు ఇవీ :

- జూన్, జూలైలో సాగు చేసిన వేరుశనగ పంట ప్రస్తుతం శాఖీయ దశ నుంచి ఊడ దిగే దశలో ఉంది. అక్కడక్కడ రసంపీల్చు పురుగులు, తామరపురుగులు ఆశించాయి. నివారణకు ఎకరాకు 320 మి.లీ మోనోక్రోటోఫాస్ +1 లీటర్ వేపనూనె + ఒక కిలో సబ్బుపొడి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. కొన్ని చోట్ల పేనుబంక, పచ్చదోమ ఉన్నందన నివారణకు ఎకరాకు 400 మి.లీ డైమిథోయేట్ లేదా 400 మి.లీ మిథైల్ ఓ డెమటాన్ లేదా 40 గ్రాములు థయోమిథాక్సాం 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.


వరిలో మందుల పిచికారి

- ప్రత్తి పంట శాఖీయ, పూత, కాయ ఏర్పడే దశలో ఉంది. అక్కడక్కడ ప్రమాదకరమైన గులాబీరంగు పురుగు ఆశించినందున తొలిదశలోనే నివారించుకోవాలి. లేదంటే పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎకరాకు నాలుగు నుంచి ఆరు ఫిరమోన్ ఎరలు ఉంచాలి. గుబురుగా ఉన్న గుడ్డిపూలను తొలగించుకోవాలి. 5 శాతం వేపగింజల కషాయం లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఒకవేళ గుబురుపూలు, పురుగు ఆశించిన కాయలు ఎక్కువగా కనిపిస్తే 2 మి.లీ క్వినాల్‌ఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరోఫైరిపాస్ లేదా 1 గ్రాము థయోడికార్బ్ లేదా 2 మి.లీ ప్రొఫినోఫాస్ లీటర్ నీటికి కలిపి బాగా తడిచేలా 10 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేయాలి. పురుగులను గమనిస్తే 2 మి.లీ ప్రొపినోఫాస్ లేదా 1.5 గ్రాములు లార్విన్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తేమ ఉన్న ప్రాంతాల్లో ఎకరాకు 20 కిలోలు యూరియా, 15 కిలోలు పొటాష్ ఎరువులు వేసుకుంటే మేలు.

పాడి-పంట

- ఆముదం పంట శాఖీయ దశ నుంచి కం కి ఏర్పడే దశలో ఉంది. ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఎకరాకు పైపాటుగా ఆరు కిలోలు నత్రజని ఎరువు వేసుకోవాలి.
- వరి సాగు చేసిన ప్రాంతాల్లో అక్కడక్కడ కాండం తొలిచే పురుగు ఆశించింది. 2.5 మి.లీ క్లోరోఫైరిపాస్ లేదా 1.5 గ్రాములు అసిఫేట్ లేదా 2 గ్రాములు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. సుడిదోమ ఆశించకుండా వరి పొలంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు మేర కాలిబాట వదలాలి. సుడిదోమ నివారణకు ఎకరాకు 330 మి.లీ అప్లాడ్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

కబడ్డీ విజేతలు గుంతకల్లు, ఎస్ఎస్‌బీఎన్ జట్లు



బాలికల విజేత ఎస్ఎస్‌బీఎన్ జట్టు

అనంతపురం సప్తగిరి సర్కిల్: బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల బాలుర జట్టు విజేతగా గుంతకల్లు, బాలికల జట్టు విజేతగా ఎస్ఎస్‌బీఎన్ బాలికల జట్లు నిలిచాయి. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలుగా నిలిచిన జట్లకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, సెన్సార్‌బోర్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి ట్రోఫీలు, నగదును ప్రదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణస్థాయి క్రీడలు మరుగున పడకూడదనే ఉద్దేశంతో కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరిష్‌రెడ్డి, డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్, ప్రతాప్‌రెడ్డి, మహిళా విభాగం మల్లీశ్వరి, శ్రీరూప, వెంకటేశ్వరరావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

పురుషుల విభాగం : మొదటి బహుమతి–గుంతకల్లు జట్టు, రెండో బహుమతి–ఎస్కేయూ జట్టు, మూడో బహుమతి–ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు, నాల్గో బహుమతి–వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ జట్టు,

మహిళల విభాగం : మొదటి బహుమతి–ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు, రెండో బహుమతి–ఆర్డీటీ ఆత్మకూరు జట్టు, మూడో బహుమతి–ఎస్కేపీ డిగ్రీ కళాశాల జట్టు, నాల్గో బహుమతి–కేజీబీవీ కూడేరు జట్టు నిలిచాయి.

‘అనంత’కు 100 టీఎంసీల నీరు కేటాయించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ డిమాండ్


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురం రూరల్: అనంతపురం జిల్లాకు హంద్రీనీవా కాలువ ద్వారా వంద టీఎంసీల నీరు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ ఆధ్వర్యంలో సాగు, తాగునీటి వనరుల అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని 3.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం చెరువులు నింపే పనిలో ఉన్నారు తప్పితే డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టే ఆలోచన మాత్రం లేదన్నారు. కేవలం చెరువులు నింపితే ఆయకట్టు రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులకు అంచనాలు పెంచుతూ సొమ్ము చేసుకోవడంపై పాలకులు దృష్టి సారిస్తున్నారని, జిల్లాకు అవసరమైన నీటిని తీసుకోవడంపై దృష్టి సారించడంలేదని విమర్శించారు. జిల్లాలో నెలకొన్న కరువుపై సీఎంకు వివరించేందుకు అఖిలపక్షాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మూడేళ్ల టీడీపీ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు 20 దపాలుగా వచ్చారు తప్పితే జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. విదేశీ పర్యటనల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడం మినహా అభివృద్ధి చేసిందిలేదన్నారు. మానవహక్కుల వేదిక నాయకులు బాషా, చంద్రశేఖర్, శాంతినారాయణ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ఆధునికరించి జిల్లా 100టీఎంసీల నీటిని సాధించుకుంటే కరువు నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. ఇందు కోసం పార్టీలకతీతంగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. వచ్చే నెలలో కమ్యూనిస్టు ఉద్యమనేత వీకే ఆదినారాయణరెడ్డి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జాఫర్, కాటమయ్య, చిరుతల మల్లికార్జున, లింగమయ్య, కేవీ రమణ, కేశవరెడ్డి, మహిళా విభాగం నేతలు పద్మావతి, వరలక్ష్మి, శ్రీరాములు, షేకన్న, నరసింహులు, రాయుడు పాల్గొన్నారు.

నేటినుంచి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ


పంపిణీకి సిద్ధంగా ఉన్న ప్రత్యామ్నాయ విత్తనాలు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో ఆగస్టు, సెప్టెంబర్‌లో ఆరు లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ పంటలు సాగులోకి తీసుకురావాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా రైతులకు కొన్ని విత్తనాలు ఉచితంగానూ, మరికొన్ని విత్తనాలు రాయితీతో అందజేసే కార్యక్రమం సోమవారం నుంచి అన్ని మండలాల్లో ప్రారంభించనుంది. ప్రస్తుతానికి వేరుశనగ 2.54 లక్షల హెక్టార్లలో వేరుశనగ, మరో 60 వేల హెక్టార్లలో ఇతర పంటలు వేశారు. ఇంకా 6 లక్షల హెక్టార్ల వరకు పంటలు వేసుకోలేదని వ్యవసాయ శాఖ నివేదిక తయారు చేసింది. దీంతో భూములు ఖాళీగా పెట్టుకోకుండా ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచిస్తూ విత్తన పంపిణీ మొదలుపెట్టారు. బయోమెట్రిక్ పద్ధతిలో ఒక్కో రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాలకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలని నిర్ణయించారు. మండలాల్లో గ్రామాల వారీగా విత్తన పంపిణీ షెడ్యూల్ ప్రకటించారు. ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకువస్తే వేలిముద్ర తీసుకుకొని అందులో ఈ–క్రాప్ బుకింగ్ విస్తీర్ణం పోనూ మిగతా విస్తీర్ణానికి విత్తన పంపిణీ చేయనున్నారు.

58 మండలాల్లో వర్షపాతం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో అక్కడక్కడ ఓ మాదిరి వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు 58 మండలాల పరిధిలో 8.1 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. బొమ్మనహాళ్ 45 మి.మీ, బ్రహ్మసముద్రం 30.2 మి.మీ, పామిడి 28.6 మి.మీ, గార్లదిన్నె 27.8 మి.మీ, ఉరవకొండ 26.2 మి.మీ, శింగనమల 25.7 మి.మీ, వజ్రకరూరు 24.3 మి.మీ, పుట్లూరు 23.3 మి.మీ, డి.హీరేహాళ్ 21.9 మి.మీ, తాడిపత్రి 20.5 మి.మీ, గుమ్మగట్ట 19.9 మి.మీ, విడపనకల్ 16.9 మి.మీ, కళ్యాణదుర్గం 15.3 మి.మీ, కనగానపల్లి 12.3 మి.మీ, కూడేరు 12 మి.మీ, తాడిమర్రి 10.3 మి.మీ వర్షం కురిసింది. గుంతకల్లు, పెద్దవడుగూరు, కనేకల్లు, బుక్కరాయసముద్రం, నార్పల, యల్లనూరు, కంబదూరు, రామగిరి, చెన్నేకొత్తపల్లి, గాండ్లపెంట, కదిరి, నల్లమాడ మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అగళి, తనకల్లు, కుందుర్పి, శెట్టూరు, పరిగి మండలాలు మినహా మిగతా ప్రాంతాల్లో తుంపర్లు పడ్డాయి. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ కాగా ప్రస్తుతానికి 63.9 మి.మీ నమోదైంది. ఈ ఖరీఫ్‌లో జూన్ ఒకటి నుంచి ఇప్పటి వరకు 187 మి.మీ గానూ 17 శాతం తక్కువగా 154 మి.మీ వర్షపాతం నమోదైంది.

నూతన నియామకాలు రద్దు చేయాలి


ధర్నాలో పాల్గొన్న గోపాలమిత్రలు

రెండో రోజు ధర్నాలో గోపాల మిత్రల డిమాండ్

అనంతపురం అగ్రికల్చర్: త్రిసభ్య కమిటీ విచారణ నివేదిక రాకుండానే నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా 30 మంది గోపాలమిత్రలను విధుల్లో తీసుకోవడం దారుణమని తొలగించిన గోపాలమిత్రలు విమర్శించారు. ఆదివారం తమ డిమాండ్ల సాధనలో భాగంగా తొలగించిన వారు రెండో రోజు స్థానిక పశుసంవర్ధక, డీఎల్‌డీఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నేత వెంకటేశ్ మాట్లాడుతూ అకారణంగా తొలగించిన 67 మందిని విధుల్లోకి తీసుకోకపోతే రోడ్డున పడిన కుటుంబాలు ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తలుపుల మండలానికి చెందిన నరసింహులుకు మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలన్నారు. కొత్తగా తీసుకున్న వారి నియామకాలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ (ఏపీఎల్‌డీఏ) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) డాక్టర్ కొండలరావు జిల్లాకు వచ్చినా తమ సమస్యపై దృష్టి పెట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయడానికి సీఈఓ, ఈవో, చైర్మన్ చొరవ తీసుకోవాలన్నారు. లేదంటే ఎన్ని రోజులైనా ఆందోళన కొనసాగిస్తామన్నారు. ధర్నాలో తిరుపాలరెడ్డి, జీవన్‌కుమార్‌రెడ్డి, పెద్దన్న, ఓబులేసు, వెంకటేశులు, తిరుపాలు, గురివిరెడ్డి, కాటమయ్య, శివయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు స్పందన



అనంతపురం ఎడ్యుకేషన్: ఏపీ హిందీ ప్రచారసభ ఆధ్వర్యంలో 'హిందీకా మహత్త్వ' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. అనంతపురంతో పాటు కడప, రాజమండ్రి, బెస్తవారిపేట, విశాఖపట్నం, పార్వతీపురంలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లోనూ 982 మంది విద్యార్థులు హాజరయ్యారని ఏపీ హిందీ ప్రచారసభ కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. అనంతపురంలోని కేంద్రాన్ని ఉపాధ్యాయ సత్తా జిల్లా ప్రధానకార్యదర్శి ఫయాజ్, సంయుక్త కార్యదర్శి నాగరాజు పర్యవేక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు హిందీ ప్రచారసభ రాయలసీమ కన్వీనర్ చక్రపాణి, హాజీకరీం పాల్గొన్నారు.

మిలియన్‌మార్చ్‌ను విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

అనంతపురం ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథక ఉద్యోగుల సంఘం (ఏపీసీపీఎస్ఈఏ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న విజయవాడలో తలపెట్టిన 'మిలియన్ మార్చ్' శాంతియుత ర్యాలీని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామాంజనేయులు, ఏజీ జేఏసీ (అమరావతి) జిల్లా చైర్మన్ శీలా జయరామప్ప, ఏపీ హంస జిల్లా అధ్యక్షురాలు కోకిల చాముండేశ్వరి చేతుల మీదుగా మిలియన్‌మార్చ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రేమనాథ్, మారుతి, వెంకటనారాయణరెడ్డి, రామన్న, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

'రుణమాఫీ ఒకేసారి అమలు చేయాలి'



సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

అనంతపురం అర్బన్: జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా రైతుల పంట రుణమాఫీ మిగిలిన మూడు విడతలు ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని సీపీఎం డిమాండ్ చేస్తోందని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. రుణమాఫీ అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 31న జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం స్థానిక గణేనాయక్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రైతుల రుణమాఫీకి 8,06,722 మంది రైతులు అర్హులని వీరికి రూ.2,728.93 కోట్లు చెల్లించనున్నట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించిందన్నారు. ఇప్పటి వరకు బాండ్ల రూపంలో చెల్లించింది రూ.1,400 కోట్ల లోపేనని అన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన రైతాంగాన్ని కాపాడేందుకు మిగిలిన మూడు విడతల రుణమాఫీ ఒకేసారి చెల్లించాలన్నారు. జిల్లాలో కరువుపై యుద్ధం చేస్తామన్న ప్రభుత్వ మాటలు ఆచరణలో విఫలమయ్యాయని విమర్శించారు. రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ అనంతపురం నుండి కదిరి రోడ్డుకు ఇటుకలపల్లి, అనంతలక్ష్మి కాలేజ్ ప్రక్కన డెవలప్‌మెంట్స్‌తో కూడిన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు కలవు. ప్లాటు చూడటానికి కారు సౌకర్యం కలదు. సంప్ర॥ 7013353063, 7666955575. [A-3313]

■ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్రదించండి: 7676100009, www.royalprovince.com [WB-20143]

LEASE / RENT

■ ATP, హౌసింగ్ బోర్డ్ – వెంకటేశ్వర నగర్, 2వ లైన్ విశాలమైన తూర్పు ఫేస్ 2 BHK, కారు పార్కింగ్ సౌకర్యంతో నివాసానికి / ఆఫీస్‌కు Lease / Rent కు కలదు. సెల్ : 9849463347. [A-597608]

బ్రిక్స్ ఫ్యాక్టరీ అమ్మబడును

■ రాప్తాడు మండలం, రామనేపల్లి దగ్గర, నేషనల్ హైవేకి దగ్గరలో 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లైట్ వెయిట్ (ఫ్లైయాష్) బ్రిక్స్ ఫ్యాక్టరీ, స్థలం + మిషనరీతో సహా అమ్మకంనకు కలదు. వివరాలకు సంప్ర॥ 9052656667. [A-3312]

Education

ఫ్రీ కంప్యూటర్ ట్రైనింగ్

■ M.R. కంప్యూటర్స్, అనంతపురం నందు ఉచితంగా కంప్యూటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వబడును. అడ్మిషన్లకై సంప్రదించండి : 9550064270, 9908407400. [A-3314]

CA – CPT IPCC
Fail అయిన విద్యార్థులకు
STUDY HOURS (8 AM to 8 PM)
Daily Tests & కోచింగ్ 21-8-2017 ప్రారంభము.
సాయిస్నేహ 'CA' అకాడమీ
రాజు రోడ్డు, అనంతపురం. 9849854875

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-597603]

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

EDUCATION

■ **D.Ed 2017-19 Batch 25K/2** years D.Ed 2016-18 & 2017-19 Batch 50K/2 years. Contact: 8310 354447 Ananthapuram (No Agents) [H-693817]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597600]

COMPUTER COURSES

■ M.S.Office, DTP, Tally. PGDCA, Auto Cad, C,C++Java,Oracle, •net & Web Designing, Sai Instituttte, 14/402, Kamalanagar, ATP, 9885738299. [A-3321]

Services

GOLD FINANCE

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

SERVICES

■ అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ప్లీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]

Wanted

WANTED

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్‌గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18-40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ SHARA కంపెనీ రాయలసీమలో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌లొ 10-డిగ్రీ P/F, వ:18-26 సం॥ యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income: 7000-15000/- నోఫీజు, ఫ్రీరూం, ✆ 8179527377. [T-863178]

■ హైదరాబాద్ సమీపంలో గల కంపెనీలో మరియు ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు) రూం + భోజనం ఫ్రీ, జీతం: 10-12 వేలు, కడప – 97039 28465. [L-598097]

■ **Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్** బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్‌పాస్ ఫ్రీ.Age:18-25,సంప్ర:6-279, సాయి క్రిష్ణ గ్రూప్. J.Hills, Hyd. 7780115222. [H-595546]

■ **హైదరాబాద్‌లో 5స్టార్ హోటల్స్‌లో** సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీ: 12,000 -13,900 /-రూం+ భోజనం సౌకర్యం సాత్విక ఎ॥ పైజెస్, రె॥బజార్, Sec. 9030276056, 9010365443. [H-693394]

■ శ్రీ ఫ్యాషన్స్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. జీతం : 6,000/-. సంప్ర : శ్రీ ఫ్యాషన్స్, 14-176, కమలానగర్, అనంతపురము. సెల్ : 7993874626. [A-3308]

■ డా॥ రెడ్డీస్ ఫౌండేషన్ (GROW) వారు యువతీ యువకులకు ఉద్యోగ నైపుణ్యం నందు శిక్షణ ఇచ్చి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడును. 7032649941, 7032905408. [A-597578]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు తెలుగులో మంచిగా మాట్లాడగల లేడీ టెలికాలర్స్ కావలెను. జీ: 10-30వేలు+ ఇన్సెంటివ్స్. ఫోన్: 9121616953. [H-693569]

■ **ఫీజులేదు. Hyd.లో ప్రముఖ కం॥లకై** హెల్పర్స్, ప్యాకర్స్,సూ॥వై॥ కా॥.జీతం:12-18వేలు. రూం +భో॥ఫ్రీ. ESI, PF. సంప్ర:సాయి సంధ్య సర్వీస్, H: 5-271/1, బాలానగర్.Hyd. 9100748953. [H-618934]

■ నంద్యాల, బనగానపల్లె, ఎర్రగుంట్ల, తాడిపత్రి, నెల్లూరు, తిరుపతి సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20-45, 8 గం॥లు డ్యూటీ, జీతం: 8-10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598181]

■ ATP నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, ట్యాలీ అకౌంటెంట్స్, టీచింగ్ ఫ్యాకల్టీ (M/F), వార్డెన్స్, ట్యూటర్స్, సేల్స్ పర్సన్స్, ఆఫీస్ బాయ్స్, ఆయాలు, రిసెప్షనిస్ట్, ANM / GNM వెంటనే కావలెను. 8297196353, 8297269022. [A-3289]

■ మీరు నిరుద్యోగుల : అయితే మా కంపెనీ వ్యాపార ప్రకటనలు SMS (r) పాంప్లేట్స్ ద్వారా పంపుటకు స్త్రీ+పు అభ్యర్థులకు 10 మందికి అవకాశం కలదు. ఫుల్‌టైం+ పార్ట్‌టైం. అవకాశం కల్పించబడును. (Mobile Free) ఆకర్షణీయమైన జీతం. Ph: 95735 98367. [R-222]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు అర్హతకు తగిన ఉద్యోగం అనంతపురం (లోకల్) నందు చూపించబడును. Qual: 10th to P.G. సంప్రదించండి 2nd Floor, B.S.N. కాంప్లెక్స్, రాజు రోడ్, ATP. 8977578478. [A-3306]

■ **URGENTLY WANTED TEACHERS:** To Teach Social, Physics for 6 to 10th And Social, Science subs for 1to 5th E.M. Classes and Also computer Teacher. 50KM Travelling up & down T.A. with salary. Here staying Free Food& Accommodation. Immediately. Contact: VIGNAN E.M. HIGH. SCHOOL, SOMANDEPALLI, Near Penukonda, Anantapuram (Dist) Cell: 9440416950, 9492625602. [A-3316]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హ్యాపీ సండే

అనంతపురం న్యూసిటీ: స్థానిక శారదనగరపాలకోన్నత పాఠశాలలో ఆదివారం హ్యాపీసండే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కమిషనర్ పీవీవీఎస్ మూర్తి హాజరయ్యారు. విద్యార్థులు ఆటలు, పాటల పోటీల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉండే ప్రజలు పెద్దగా కార్యక్రమంలో పాల్గొనలేదు. ఉపాధ్యాయులు, విద్యార్థులతోనే కార్యక్రమం జరగడం పలు విమర్శలకు దారితీసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో...

అనంతపురం కల్చరల్: నగరంలోని పలు వృద్ధాశ్రమాలలో సాయి సంస్థ వారు హ్యాపీ సండే పేరిట ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామనగర్‌లోని సురక్ష వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమానికి బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం జిల్లా ఇన్‌చార్జ్ సిస్టర్ శారదక్క ముఖ్య అతిథిగా విచ్చేసి వృద్ధులందరికి స్వయంగా వడ్డించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల దయలేకుండా వృద్ధాశ్రమాల పాలు చేస్తున్న కర్కశ హృదయులున్న ఈ ప్రపంచంలోనే మానవత్వం పరిమళించే మంచి మనుషులుండడం దైవలీల అని పేర్కొన్నారు. ప్రేమతో వృద్ధులను చేరదీస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. ఇకపై ప్రతి ఆదివారం అనాథ వృద్ధులకు హ్యాపీ సండే పేరిట ఆనందం కల్గించే వాటిని కల్పిస్తామని సాయి సంస్థ నిర్వాహకులు తెలిపారు.

వ్యక్తికి గాయాలు

అనంతపురం సెంట్రల్: నగర శివారులోని టీవీటవర్ వద్ద ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో శివ(25) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. నగరంలో టీటీడీ కల్యాణమంటపం సమీపంలో నివాసముంటున్న ఆయన వ్యక్తి గత పనిపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ఘటనలో శివ గాయపడడంతో స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుల ఘర్షణ

అనంతపురం సెంట్రల్: రూరల్ మండలం ఎన్ఆర్ కాలనీలో ఇద్దరు యువకులు గొడవపడ్డారు. రూరల్ పోలీసుల కథనం మేరకు... ఎన్ఆర్ కాలనీకి చెందిన అశోక్, వన్నూరువలీలు ఆదివారం సాయంత్రం డబ్బులు విషయంపై వాగ్వాదానికి దిగారు. మాటమాట పెరిగి కొట్టుకునే స్థాయికి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ సీఐ కృష్ణమోహన్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

అనంతపురం రూరల్: పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నగరంలో ని ఎస్వీ ఆసుపత్రి డాక్టర్ రత్నాకర్‌రావు విశ్రాంత ఉద్యోగులకు కీళ్లమార్పిడి పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం కీళ్ల మార్పి డి అవసరమైన రోగులను శస్త్రచికిత్సలకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్నగౌడ్, బసవరాజులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యం..!

- యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



సాయినగర్ ఆరోక్రాస్‌లో సెట్‌బ్యాక్స్ వదలకుండా నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

అనంతపురం న్యూసిటీ: నగరంలో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చేస్తామని నెల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులు నానా హంగామా చేశారు. అందరూ నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. కానీ అది మాటలకే పరిమితమైంది. నగరంలో నిర్మాణాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలతోనే నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. మేయర్ స్వరూప దత్తత తీసుకున్న 32వ డివిజన్ లోని సెవెన్‌హిల్స్ కాలనీలో నాల్గో వీధిలో చేపడుతున్న నిర్మాణానికి సెట్ బ్యాక్స్ లేకపోవడంతో పాటు మరో ఫ్లోర్ వేస్తున్నారు. దీనికితోడు ఇంటి ముందున్న కాలువపై భారీ వాహనాలు వెళ్లడంతో అది దెబ్బతింది. ఇది తెలిసినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. అదే వీధిలో నిర్మాణంలో ఉన్న మరో కట్టడానికి కూడా ఎటువంటి సెట్‌బ్యాక్స్ లేవు. భవిష్యత్తులో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో అర్థం కావడం లేదు.

సెలవులో దినాల్లో..

బిల్డర్లు, యజమానులు సెలవు దినాల్లో నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నారు. ఆ రోజున అధికారులు అందుబాటులో ఉండరని అప్పటికప్పుడు స్లాబ్స్ వేసేస్తున్నారు. సెలవు దినాల్లో నిఘా పెడితే అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టవచ్చన్న వార్తలు వినబడుతున్నాయి.

చర్యలు తప్పక తీసుకుంటాం

నగరంలో అక్రమ నిర్మాణాలు జరిగితే తప్పక చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే టీపీఎస్‌లను అప్రమత్తం చేశాం. ఎక్కడెక్కడ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదు.

– మునిచంద్రశేఖర్, టీపీఓ

వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి

అనంతపురం న్యూసిటీ: పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కమిషనర్ పీవీవీఎస్ మూర్తి డీసీఎంఎస్ కొట్టాల ప్రజలకు సూచించారు. డీసీఎంఎస్ కొట్టాల వెనుకవైపు ఉన్న కాలువల్లో బ్లాక్ కావడంతో ప్రజల ఫిర్యాదు మేరకు ఆదివారం పూడికతీత పనులు చేయించారు. కాలువగట్లపై మల, మూత్ర విసర్జన చేయడం సరికాదని కమిషనర్ స్థానికులకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుకు స్థానికులు తాము బాడుగ ఇళ్లలో నివాసముంటున్నామని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ప్రజలు తెలిపారు. కమిషనర్ వెంట, డీఈ నరసింహం, ఏఈ మహదేవప్రసాద్, శానిటరి ఇన్‌స్పెక్టర్ సురేంద్రలున్నారు.



డీసీఎంఎస్ కొట్టాల ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

ఎవరు బాధ్యత వహిస్తారు?

ఇనుప చువ్వలు తగిలి విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని కమిషనర్ పీవీవీఎస్ మూర్తి రాజేంద్ర నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం రాజేశ్వరిని ప్రశ్నించారు. ఆదివారం కమిషనర్ స్కూల్‌ను పరిశీలించారు. రేకులషెడ్లకు ఆనుకుని ఇనుపచువ్వలు వేలాడుతూ కన్పించడాన్ని చూసిన కమిషనర్ స్కూల్ యాజమాన్యంపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణం వాటిని గోడకు ఆనుకునేలా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు.

డ్యాన్స్, డ్రాయింగ్‌లో ఉచిత శిక్షణ



వేసిన చిత్రాలను చూపుతున్న చిన్నారులు

బుక్కరాయసముద్రం (శింగనమల) : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని రోటరీపురం వద్ద ఉన్న జీవని స్వచ్ఛంధ సంస్థలో కళాసాగర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అనాథ పిల్లలకు డ్రాయింగ్ , డ్యాన్స్‌లలో ఒకరోజు ఉచిత శిక్షణ కార్యక్రమం జరిగింది. డ్యాన్స్ మాస్టర్ కత్తి విజయ్‌కుమార్ చిన్నారులకు డ్యాన్స్, డ్రాయింగ్‌లలో శిక్షణ ఇచ్చారు. అనాథలకు తనవంతుగా కళలను నేర్పించడం కోసమే ఈ శిక్షణ ఇచ్చినట్లు విజయ్‌కుమార్ తెలిపారు.

కార్డన్ సర్చ్

అనంతపురం సెంట్రల్: రూరల్ మండలం పిల్లిగుండ్లకాలనీలో ఆదివారం రాత్రి టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్‌రెడ్డి కార్డన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమందికి టూటౌన్ ఎస్ఐ శివగంగాధర్‌రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవనం సాగించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లపై దాడికి ఖండన



సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు

అనంతపురం ఎడ్యుకేషన్: కర్నూలు జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడాన్ని జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం (ఏడీపీఎస్ఏ) ఖండించింది. ఈ మేరకు ఆదివారం ఉదయం జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్, ప్రధానకార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీఆర్‌ఓ రవిచంద్రారెడ్డి, పీఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, రామచంద్ర, జానకిరాములు, మనోహర్, రఫీ, రామ్మోహన్ పాల్గొన్నారు. ముందుగా కర్నూలు జిల్లాలోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన పదో తరగతి విద్యార్థిని మృతికి సంతాపం తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యార్థిని మృతదేహాన్ని చూడడానికి ఆస్పత్రికి వెళ్లిన యాజమాన్యం పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడులకు పూనుకోవడం అన్యాయమన్నారు. దాడికి పాలపడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అనాథశ్రమానికి బియ్యం వితరణ

ఎస్కేయూ: డాగురే ఫొటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాజమునీంద్ర అనాథశ్రమానికి రెండు బియ్యం ప్యాకెట్లు వితరణ చేశారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అనాథశ్రమానికి బియ్యం వితరణ ఇచ్చామని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.

అరంగేట్రం అదరహో



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అనంతపురం కల్చరల్: రైల్వే ఫీడర్ రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం 'నృత్య కళానిలయం' సంధ్యామూర్తి శిష్యబృందం రంగస్థల ప్రవేశ కార్యక్రమం జరిగింది. శ్రీవల్లి, శ్రీహిత, భవిత, నందిని, మేఘన, నేహిత, సంహిత, ఛాయాశ్రీ, ఉషశ్రీ, వెర్నిక, రుద్విక తదితరులు అరంగేట్రంలోనే అదరగొట్టేశారు. అన్నమయ్య, పురంధరదాస, త్యాగయ్య సంకీర్తనలపై చిన్నారులు నర్తించి మెప్పించారు. శ్రద్ధ, మహాలక్ష్మి గాత్రానికి వయోలిన్‌పై రమణ, మృదంగంపై సుధాకర్ వాయిద్య సహకారమందించారు. కల్యాణదుర్గం ఆర్డీవో రామారావు, డాక్టర్ బాలా కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం

ఎస్వీసినీమాక్స్	– జయ జానకీ నాయక
గౌరి	– ఫిదా
నీలిమ	– రారండోయ్ వేడుక చూద్దాం
త్రివేణి	– జయ జానకీ నాయక
తరంగణి	– ఆనందోబ్రహ్మ
తేజస్విని	– నక్షత్రం
శాంతి	–నేనే రాజు నేనే మంత్రి
సుధ	–జయ జానకీ నాయక
గాయత్రి	– 1947 ఇండిపెండెన్స్ సపరేషన్ (హిందీ)
గంగ	– లై
గౌతమి	– గౌతమ్‌నంద



గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్ల్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సైనోవియల్ ద్రవం
4) కోశరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్విసోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బ్యాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బ్యాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) ఫైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరుసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూది తో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2)** 2 **3)** 4 **4)** 1
5) 4 **6)** 1

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8)** 3; ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15)** 1; A
16) 4; O Fani Yellow
17) 2; O **18)** 2; O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,

21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?

22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:


(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3

'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction

(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నానా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సమూహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!




హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



వైభవంగా నేమకల్లు రథోత్సవం

బొమ్మనహాళ్:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేమకల్లులో ఆంజనేయ స్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. శ్రావణ మాసం ముగింపు కావడంతో భక్తులు మూడు (కసాపురం, నేమకల్లు, మురడి) ఆలయాలను దర్శించుకుని శనివారం నేమకల్లు ఆలయంలో నిద్ర చేసి ఆదివారం రథాన్ని లాగారు. ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ, ఆకుపూజ, గంగాభిషేకం, బంగారు కిరీటం, వెండి పాదాలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహామంగళ హారతి, ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు మెదేహాళ్ ట్రస్ట్‌వారిచే అన్నసంతర్పణ నిర్వహించారు. రాత్రి 7 గంటలకు లంకాదహనం జరిగింది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఈఓ శ్రీనివాసులు, ధర్మకర్త కాశీనాథ్, మండల కమిటీ సభ్యులు, కార్యనిర్వాహక సిబ్బంది భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.



ప్రత్యేక అలంకరణలో నేమకల్లు ఆంజనేయస్వామి, రథాన్ని లాగుతున్న భక్తులు

సవీరా, మెడికల్ జట్ల విజయం



తలపడుతున్న మెడికల్, ఏపీ ట్రాన్స్‌కో జట్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్: అనంతపురం నగర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జిల్లా స్థాయి ఉద్యోగుల క్రికెట్ టోర్నీలో సవీరా, మెడికల్ అండ్ హెల్త్ జట్లు విజయం సాధించాయి. ఆదివారం స్థానిక నీలం సంజీవరెడ్డి క్రీడా మైదానంలో జరిగిన టోర్నీలో మొదటి మ్యాచ్‌లో సవీరా హాస్పిటల్స్, జిల్లా పరిషత్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జిల్లా పరిషత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 113 పరుగులు సాధించింది. జట్టులో ఇమ్రాన్ అలి 35, ప్రతాప్ 31 పరుగులు చేశారు. సవీరా జట్టులో అఫ్జల్ 2, పరమేశ్వర్ 2, లక్ష్మీనారాయణ 2 వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సవీరా జట్టు 13.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. జట్టులో నరేంద్ర 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 44, ప్రదీప్ 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 37 పరుగులు చేసి జట్టుకు విజయాన్నందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్‌లో ఏపీ ట్రాన్స్‌కో, మెడికల్ అండ్ హెల్త్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఏపీ ట్రాన్స్‌కో జట్టు 17.2 ఓవర్లలో 121 పరుగులు చేసి ఆలౌటైంది. జట్టులో కిరణ్ 54 పరుగులు సాధించాడు. మెడికల్ అండ్ హెల్త్ జట్టులో జాఫర్‌వలి 5 వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మెడికల్ అండ్ హెల్త్ జట్టు 19.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. జట్టులో శౌరి 4ఫోర్ల సహాయంతో 41, విజయ్ 2 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 35 పరుగులు సాధించాడు. ఏపీ ట్రాన్స్‌కో జట్టు బౌలర్ కిరణ్ 3 వికెట్లు సాధించాడు. ఈ మ్యాచ్‌లను నగర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శివారెడ్డి, ఉపాధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయరాజు, జాయింట్ సెక్రెటరి వీరనాగేంద్రరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరి జయకిషోర్, మల్లికార్జున పర్యవేక్షించారు. ఈ మ్యాచ్‌లకు అంపైర్లుగా ఆనంద్, చంద్రమౌళిలు వ్యవహరించారు.

అండర్-16 టోర్నీలో 'అనంత'కు భారీ ఆధిక్యత

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరుగుతున్న అండర్-16 రాష్ట్ర స్థాయి టోర్నీలో అనంత జట్టు భారీ ఆధిక్యత సాధించింది. ఈ మ్యాచ్‌లో అనంతపురం, శ్రీకాకుళం జట్లు తలపడ్డాయి. తొలిరోజు వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో 44-4 ఓవర్‌నైట్ స్కోరుతో రెండవ రోజు మ్యాచ్‌ను ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు అనంత బౌలర్లు గణేష్‌రెడ్డి, వెంకటరమణల ధాటికి 39.2 ఓవర్లలో 61 పరుగులకే కుప్పకూలింది. అనంత బౌలర్లు గణేష్‌రెడ్డి 4, వెంకటరమణ 4 వికెట్లు తీసి శ్రీకాకుళం జట్టును కుప్పకూల్చారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంత జట్టు ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ యోగానంద 228 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 154 పరుగులు సాధించాడు. మొత్తమ్మీద అనంతపురం జట్టు 75.2 ఓవర్లలో 336 పరుగులు సాధించింది. దీంతో అనంతపురం జట్టు 269 పరుగుల ఆధిక్యత సాధించింది. అనంతరం రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు రెండవ రోజు ఆటముగిసే సమయానికి 6 ఓవర్లలో 8 పరుగులకు 1 వికెట్ కోల్పోయింది. అనంత జట్టు బౌలర్ గణేష్‌రెడ్డి 1 వికెట్ సాధించాడు. అనంత జట్టు ప్రదర్శన అద్భుతమైనదని జిల్లా క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాంఛోఫెర్రర్, కేఎస్ షాహబుద్దీన్ తెలిపారు.

బుగ్గరామలింగేశ్వరుడిని దర్శించుకున్న విశ్వనాథ్



బుగ్గరామలింగేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న కాశీనాథుడు



కాశీనాథుడిని సన్మానిస్తున్న బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీసభ్యులు

తాడిపత్రి టౌన్ : తాడిపత్రి బుగ్గరామలింగేశ్వరస్వామిని ఆదివారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కాశీనాథుడి విశ్వనాథ్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సభ్యులు రవిప్రసాద్, చంద్రశేఖర్‌తో పాటు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన బుగ్గరామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శిల్ప సంపదను చూసి కొనియాడారు. అలాగే రమణ మహర్షి అనాథ శరణాలయానికి వెళ్లి ఆశ్రమ నిర్వాహకుడు వీవీ బ్రహ్మంను కలిశారు. ఆయన వెంట పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు, స్నేహ భారతి శిక్షణాలయ సభ్యులు మహేష్‌స్వామి, గంగాధర్, రఘురామ్, శేషాఫణి తదితరులు పాల్గొన్నారు.

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1618.02 అడుగులు
ఇన్‌ఫ్లో	: 5241 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 700 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 53.030 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	: 1617.83 అడుగులు
ఇన్‌ఫ్లో	: 9615 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8328 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.550 టీఎంసీలు



ఇంటింటికీ సత్యసాయి వైద్యసేవలు



పుస్తకావిష్కరణ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు, వైద్య ప్రముఖులు



సమ్మేళనంలో పాల్గొన్న వైద్యబృందం సభ్యులు

- సత్యసాయి సేవాసంస్థల జాతీయ అధ్యక్షులు నిమీష్‌పాండే
- ముగిసిన జాతీయ వైద్య సమ్మేళనం

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి సత్యసాయి వైద్య సేవలను ఇకపై గ్రామీణ ప్రాంతాలకు వీలైతే ఇంటింటికీ తీసుకెళ్తామని సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమీష్‌పాండే పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో రెండు రోజులుగా జరుగుతున్న సత్యసాయి జాతీయ వైద్య సమ్మేళనం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్న బాబా సూచనలతో వేలాది మంది వైద్యులు సేవ చేయడానికి సత్య సాయి సంస్థల్లో చేరుతున్నారని వారి అభీష్టం మేరకు వైద్య సేవలను గ్రామీణుల చెంతకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ సమ్మేళనం వైద్యులు, వైద్య సిబ్బంది, హెల్త్‌కేర్ మిషన్ సభ్యులకు మంచి వేదికై ందన్నారు. ఇలాంటి వేదికల ద్వారా అన్యోన్యత ఏర్పడి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దనుందన్నారు. అనంతరం కాంచీపురంలోని అన్నా క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్ రచించిన అవతార్ అనే పుస్తకాన్ని ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్‌రావు, ఆర్‌జే రత్నాకర్, వైద్యబృందం సభ్యుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. అలాగే పేదలకు అత్యుత్తమ సేవలు అందించిన సుమారు 40 మంది వైద్యులకు సత్యసాయి ధన్వంతరి సేవా అవార్డులు అందించారు. కార్యక్రమంలో సుమారు 1500 మంది వైద్యబృందం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.వేణుగోపాల్, పీకే దాస్ తదితర వైద్య ప్రముఖులు పాల్గొన్నారు.

దత్తత గ్రామంలో అభివృద్ధి...



‘గుండు’సున్నా!

నియోజకవర్గం	: మడకశిర
పట్టణం	: మడకశిర మున్సిపాలిటీ
మున్సిపాలిటీలో మొత్తం జనాభా	: 21,695
పురుషులు	: 10,931
స్త్రీలు	: 10,764
మొత్తం ఓటర్లు	: 15,652
పురుష ఓటర్లు	: 7,744
మహిళా ఓటర్లు	: 7,908
మొత్తం వార్డులు	: 20

మడకశిర మున్సిపాలిటీపరిధిలోని గ్రామాలు :
మడకశిర టౌన్, ఆదిరెడ్డిపాళ్యం, బేగార్లపల్లి, అక్కంపల్లి, ఎ గొల్లహట్టి, మాళేరొప్పం, మల్లినాయకనపల్లి, చౌటిపల్లి, వడ్రపాళ్యం, చీపులేటి, దాసరబండ.

దత్తత తీసుకున్నది : ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



కొత్తమసీదు పరిసర ప్రాంతంలో డ్రైనేజీలు సక్రమంగాలేక లోపించిన పరిశుభ్రత

మేధోసంపత్తితో కూడిన రాజకీయాలు నెరపడంలో ఆయన సిద్ధహస్తుడు! సాధారణ కుటుంబ నుంచి వచ్చినా.. రాజకీయ ఉద్ధండులను సైతం తన బుట్టలో వేసుకుని వరుసగా మూడు సార్లు ఎమ్మెల్సీగా హ్యాట్రిక్ సాధించిన రికార్డు ఆయన సొంతం. రాష్ట్ర విభజన అనంతరం తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు టీడీపీలో చేరిన ఆయన.. ఆ పార్టీ భావజాలాన్ని కూడా బాగా వంటబట్టించుకున్నారు. రెండేళ్ల క్రితం తాను దత్తతకు తీసుకున్న మున్సిపాలిటీ పరిధిలో సాధించిన ప్రగతి అంటూ ఏదీ లేదు, అదే ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేకత. – మడకశిర:

- సమస్యలతో మడకశిర మున్సిపాలిటీ సతమతం
- మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విఫలం

మేజర్ పంచాయతీగా ఉన్న మడకశిర 2012, ఆగస్టు 22న మున్సిపాలిటీగా మారింది. 2015లో మడకశిర మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానంటూ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దత్తత తీసుకున్నారు. రెండేళ్లు కావస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రస్తుతం ప్రధానంగా రూ.42కోట్లతో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. మరో రూ.40కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రధానమైన ఈ రెండు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ఎమ్మెల్సీ తిప్పేస్వామి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు.

ఎటు చూసినా మురుగు నీరు

ప్రధానంగా మడకశిరలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. డ్రెయినేజీలు పూడికతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్లపైకి చేరుకుంటోంది. ఉన్న డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో ఆయా ప్రాంతాలు దుర్వాసన వెదజల్లుతుంటాయి. సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తానంటూ హామీనిచ్చిన ఎమ్మెల్సీ... నేటికీ దీనిని కార్యరూపంలోకి తీసుకురాలేదు.

మౌలిక వసతులూ కరువే..

మడకశిర పట్టణానికి వారానికి ఒక్కసారి మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అది కూడా అరకొరగానే ఉంటుంది. వీధిదీపాలు సైతం పూర్తి స్థాయిలో లేవు. ప్రధాన రహదారులకే వీధి దీపాలు ఉన్నాయి. పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీల్లో కనీస సౌకర్యాలు లోపించాయి. ఈ కాలనీలో సీసీ రోడ్ల ఏర్పాటు కలగానే మిగిలింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు మచ్చుకైనా కానరావు. డంపింగ్ యార్డు లేక చెత్తాచెదారాన్ని పెద్ద వంకలో డంప్ చేస్తున్నారు. శ్మశాన వాటికలు లేక మృతదేహాలను ఖననం చేసేందుకు పలు వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దత్తత గ్రామం అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికుల్లో అసహనం వ్యక్తమవుతోంది.

మడకశిర మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన సమస్యలు

- తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వారానికి ఒక రోజు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.
- మడకశిర పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. పాతకాలం డ్రెయినేజీలు కావడంతో శిథిలమై చెత్తాచెదారంతో నిండి ఉంటున్నాయి. మురికినీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉంటుంది.
- మడకశిర మున్సిపాలిటీకి డంపింగ్‌యార్డు లేదు. చెత్తాచెదారాన్ని పట్టణ సమీపంలోని పెద్ద వంకలోకి డంప్ చేస్తున్నారు.
- మడకశిర పట్టణానికి సరైన శ్మశాన వాటిక కూడా లేదు. మృతదేహాలను ఖననం చేసేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- మడకశిర పట్టణంలో కుక్కలు, దోమల బెడద తీవ్రంగా ఉంది. దోమల నివారణకు ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు.
- పట్టణ శివారులో ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీల్లో మౌలిక వసతులు లోపించాయి.
- పట్టణంలో వారపు సంతను రోడ్డుపైనే నిర్వహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

శంకుస్థాపనకే పరిమితమైన మడకశిర నూతన మున్సిపల్ కార్యాలయ భవనం



సీసీ రోడ్లు లేక ఇబ్బంది



బేగార్లపల్లి గ్రామంలో పూర్తి స్థాయిలో సీసీరోడ్లను ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షాకాలంలో వీధులన్నీ బురదమయమవుతున్నాయి. దత్తతకు తీసుకున్న గ్రామాల అభివృద్ధిని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టించుకోవడం లేదు. – తిమ్మప్ప, బేగార్లపల్లి, మడకశిర



డంపింగ్‌యార్డు లేకపోవడంతో చెత్తాచెదారాన్ని పెద్దవంకలోకి డంప్‌చేసిన మున్సిపల్ అధికారులు

ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి ఇచ్చిన హామీలు

- రూ.60కోట్లతో మడకశిర పట్టణ సుందరీకరణ
- పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు
- ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతంలోకి వారపు సంత మార్పు
- ప్రధాన రోడ్డుకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
- మున్సిపల్ కార్యాలయానికి కొత్త భవన నిర్మాణం
- ప్రతి వీధిలో సీసీ రోడ్ల ఏర్పాటు
- పట్టణానికి రింగ్ రోడ్డు ఏర్పాటు
- తాగునీటి సమస్య లేకుండా చర్యలు
- ప్రతి స్టాండులో కూడా సులభ్ కాంప్లెక్ ఏర్పాటు
- శ్మశానవాటిక సమస్య పరిష్కారం

ఈ సమస్యలు ఏవీ నేటికీ పరిష్కారం కాలేదు.

తాగునీటి సమస్య తీవ్రం



పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వారానికి ఒక రోజు కూడా తాగునీరు సరఫరా కావు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవ చూపిస్తారని ఆశపడ్డాం. – అహమ్మద్ ఆలీ, మడకశిర

కనీస సౌకర్యాల్లేవు



ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దత్తతకు తీసుకున్న మడకశిరలో కనీస సౌకర్యాలు లేవు. ప్రధానంగా దోమల బెడద తీవ్రంగా ఉంది. డ్రెయినేజీలు సక్రమంగా లేవు. యూజీడీ ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. కానీ ఆ దిశగా పనులు ప్రారంభం కాలేదు. – విశ్వనాథ్‌గుప్త, మడకశిర

అనంతపురం । సోమవారం । ఆగస్టు । 21 । 2017 సాక్షి

- ‘సా’ అక్షరం సెంటిమెంట్‌గా మారింది
- రూ. 75తో కార్మికుడిగా జీవితం మొదలు పెట్టా
- అభిమానులతో కళాతపస్వి కె. విశ్వనాథ్ ముఖాముఖి

ప్రేక్షకులే దేవుళ్లు



మాట్లాడుతున్న కె.విశ్వనాథ్

తాడిపత్రి టౌన్: తనకు ప్రేక్షకులే దేవుళ్లని, వారి ఆదరణతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె. విశ్వనాథ్ పేర్కొన్నారు. తాడిపత్రిలోని స్నేహ భారతి సంగీత శిక్షణాలయం, అన్నమయ్య సంకీర్తన సేవా సమితి ఆధ్వర్యంలో అశోక్ పిల్లర్ సమీపంలో ఉన్న రంగన్న ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఏకాదశ అన్నమయ్య పంచ శతగీత గళార్చన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ.. బారతీయ సంస్కృతి, సంగీతం, సాంప్రదాయాలతో కూడిన సినిమాలు అంటే తనకు మహా ఇష్టమని పేర్కొన్నారు. ఈ అంశాలే ప్రధాన ఇతివృత్తంగా పలు సినిమాలకు దర్శకత్వం చేసినట్లు గుర్తు చేశారు. తనకు ‘సా’ అనే అక్షరం సెంటిమెంట్ అని, అందుకే తాను దర్శకత్వం వహించిన సినిమాలకు మొదటి అక్షరం సా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు. అన్ని సినిమాలు ప్రేక్షకుల గుండెలో చెరగని ముద్ర వేశాయన్నారు. శంకరాభరణం సినిమా తన తల్లిదండ్రులకు అంకితమని అన్నారు.

తాడిపత్రికి చెందిన మూల నారాయణస్వామికు మద్రాసులో వాహిని స్టూడియో ఉండేదని గుర్తు చేశారు. అక్కడే తన ఓ కార్మికుడిగా సినీ జీవితం రూ. 75తో ప్రారంభమైందన్నారు. తనకు ఈ అవకాశమిచ్చిన నారాయణస్వామిని జీవితంలో మరచిపోలేనని, ఆయన పుట్టి పెరిగిన తాడిపత్రి అన్నా తనకు గౌరవమని అన్నారు.

శంకరాభరణం, సప్తపది, స్వాతిముత్యం... వంటి సినిమాలు తీయాలని అభిమానుల కోరికను ఆయన సుతిమెత్తగా తిరస్కరించారు. ఇప్పట్లో తాను సినిమాలు తీయలేనన్నారు. ప్రస్తుత దర్శకుల వైఖరిపై ప్రేక్షకులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. వారి ఇబ్బందులు వారికి ఉంటాయని, ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. స్నేహభారతి సభ్యులను, అభిమానులను అభినందించారు. కార్యక్రమంలో స్నేహ భారతి సంగీత శిక్షణాలయ సభ్యులు గంగాధర్, మహేష్‌స్వామి, రఘురామ్, శేషాఫణి, బాలసుబ్రహ్మణ్యం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రాయల ఉత్సవాలు లేనట్లే!



కొండపై శిథిలావస్థలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం



లక్ష్మీనరసింహస్వామి గర్భగుడి

- నిధులు విడుదలకు సుముఖంగా లేని ప్రభుత్వం
- అతీగతి లేని అమాత్యుల హామీ
- మారని పెనుకొండ రూపురేఖలు
- దయనీయ స్థితిలో చారిత్రక కట్టడాలు

పెనుకొండ: విజయనగర సామ్రాజ్యానికి రెండవ రాజధానిగా వెలుగొందిన పెనుకొండ... క్రమంగా నాటి వైభవాన్ని కోల్పోతోంది. శ్రీకృష్ణదేవరాయల నుంచి పలువురు రాజులు, చక్రవర్తులు పాలించిన దుర్గంలో నాటి ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయి. పెనుకొండలో చారిత్రక సంపదను కాపాడేందుకు 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతియేటా రాయల పట్టాభిషేక మహోత్సవాలకు తెరలేపింది. విజయనగర రాజుల వైభవాన్ని నేటి తరానికి తెలియజేసే విధంగా ప్రతి ఏటా ఆగస్టులో శ్రీకృష్ణదేవరాయల ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ ఈ ఉత్సవాలు నిర్వహించేవారు. 2014 తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాయల ఉత్సవాలు కళ తప్పాయి. అర్భాటాలకే ప్రాధాన్యమిస్తూ.. సాంస్కృతిక కళావైభవాన్ని కనుమరుగు చేస్తూ వచ్చారు. ఉత్సవాల నిర్వహణకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తూ వస్తుండడంతో గత ఏడాది కాంగ్రెస్ నాయకులు భిక్షాటన చేసి ఉత్సవాలు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తన పరువు కాపాడుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసారథి నానా తిప్పలు పడి, ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకుని ఉత్సవాలను మమ అనిపించారు. ఈ ఏడాది రాయల ఉత్సవాల నిర్వహణపై స్పష్టత లేకుండా పోయింది.

కనుమరుగవుతున్న చారిత్రక కట్టడాలు

గుప్తనిధుల తవ్వకాలకు పెనుకొండ దుర్గం అడ్డాగా మారింది. రాత్రి పూట ఇష్టారాజ్యంగా కొండ పైభాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు సాగిస్తున్నారు. ఇటీవల చాలా మందిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. అయినా ఈ దందా ఆగడం లేదు. దుండగుల చర్యలతో కొండపై చారిత్రక కట్టడాలు కనుమరుగవుతున్నాయి.

దయనీయ స్థితిలో కట్టడాలు

పెనుకొండ దుర్గంపైకి రూ. 5.5కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఇది అసంపూర్తిగా ఉండిపోయింది. కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కోట కింద ఉన్న కట్టడాలు దయనీయస్థితికి చేరుకున్నాయి. వీటి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. కొండ పైభాగంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని జీర్ణోద్ధారణ గావించడంతో పాటు ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ నిర్మాణానికి ఇస్కాన్ ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఈ పనులకు స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసారథి భూమిపూజ కూడా చేశారు. ఆలయ నిర్మిత ప్రాంతాలను చదను చేశారు. ఇక్కడితో ఈ పనులు ఆగిపోయాయి. కమీషన్ల కోసం స్థానికంగా ఉంటున్న కొందరు నేతల ఒత్తిళ్ల ప్రభావం కారణంగానే ఈ పనులు ఆగిపోయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఆదరణ కరువైన పెనుకొండ కోట

అటకెక్కిన నాటి హామీలు

2014లో రాయల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, ఎమ్మెల్యే బీకే.పార్థసారథి మాట్లాడుతూ.. పెనుకొండ కొండపై పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హామీనిచ్చారు. ఇందుకు గాను రూ. కోట్లలో నిధులు మంజూరు చేస్తామంటూ నమ్మబలికారు. ఈ హామీలు నమ్మిన స్థానికులు పులకించిపోయారు. ఇక పెనుకొండ రూపురేఖలు మారిపోతాయని ఆశించారు. చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం సంతరించుకుంటుందని సంబరపడ్డారు. అయితే ఇది ఎంతో కాలం నిలవలేదు. ప్రజాప్రతినిధులు ప్రకటించినట్లు అభివృద్ధి పనులకు సంబంధించి ఒక్క పైసా నిధులు కూడా మంజూరు చేయలేకపోయారు. ఆఖరుకు హామీలు ఇచ్చిన పాలకులు కొండ వైపు తిరిగి చూడలేదు. ఈ నెలలో చేపట్టాల్సిన రాయల ఉత్సవాలకు నిధులు విడుదలకు ప్రభుత్వం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో ఉత్సవాలపై నిర్వహణపై నీలి నీడలు కమ్ముకున్నాయి.



పట్టణంలోని కృష్ణదేవరాయల విగ్రహం